ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 36 | మంగళవారం 4 నవంబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



# మృత్యుఘోష

## హృదయ విదారకం

### చేవెళ్లవద్ద ఘోర రోడ్డు ప్రమాదం..ఆర్టీసి బస్సును ఢీకొన్న టిప్పర్

### ప్రమాదంలో 19 మంది మృతి.. పలువురికి తీవ్ర గాయాలు

### క్షత గాత్రులను ఆసుపత్రికి తరలింపు

"ఉదయం నాలుగున్నర కావస్తోంది.. టీఎస్ 34 టీఏ 6354 నెంబరుగల టీ ఎస్ ఆర్టీసి బస్సు తాండూరులో హైదరాబాదుకు బయలుదేరింది..ఆదివారం శెలవు కావడంతో ఇళ్లకు వచ్చిన విద్యార్థులు, విధులకు వేళ్లేందుకు ఉద్యోగులు, బతుకు తెరువు కోసం నగరానికి వెళ్లే వాళ్లు, పెద్దలు, యువకులు, చిన్నారులు మొత్తం 72 మంది ప్రయాణీకులతో బస్సు బయలు దేరింది. బస్సులో వున్న వారందరూ భవిష్యత్తుపై ఆశలు... 15నెలల చిన్నారిని ఒడిలో పడుకోబెట్టుకుని ఆతల్లి ఆ చిన్నారి గురించి ఎన్నో ఊహలు.. కళాశాలల్లో చదువులు, కార్యాలయాల్లో విధుల నిర్వహణపై ఆలోచనలు.. ఇలా ప్రశాంతంగా కొనసాగుతున్న ప్రయాణం క్షణాల్లో హృదయ విదారకంగా మారింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో టిప్పర్ రూపంలో వచ్చిన మృత్యువు భవిష్యత్తు గురించి ఎన్నెన్నో ఊహలు... ఆశలు... కలలు... కంటూ ప్రయాణిస్తున్న 19 మందిని కబళించింది."

వివరాలు 2లో

# ఉపాధి కల్పన..అభివృద్ధి
# ఇదే మా లక్ష్యం

### ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పెట్టుబడులు
### ఏపీని ఉమ్మడిగా అభివృద్ధి చేసుకుందాం..
### ఎన్నికలప్పుడే రాజకీయాలు ..
### విశాఖ సిఐఐ సదస్సుపై మంత్రి నారా లోకేష్



**అమరావతి, నవంబర్ 3 :**
పెట్టుబడులు తేవడం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. విశాఖలో ఈ నెల సిఐఐ సదస్సు నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం కూడా ఎపికి పెట్టుబడులేనని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడ మే తమ ప్రభుత్వ లక్ష్యమని నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఈ 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధప్రదేశ్ రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సోమవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేష్ (మిగతా 2లో)

### వ్యవస్థలను భ్రస్టు పట్టిస్తున్న
# రెడ్ బుక్ రాజ్యాంగం

### ఇష్టానుసారంగా అరెస్టులతో బెదరింపులు..
### ఆరగ్నైజింగ్ క్రైమ్‌కు పాల్పడుతున్న పెద్దలు..
### పాలన పక్కన పెట్టిన చంద్రబాబు..
### జోగి రమేశ్ అరెస్ట్‌తో పరాకాష్టకు..
### మండిపడ్డ వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి..



**తాడేపల్లి, నవంబర్ 3 :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వానికి అర్థమే మారిపోయిందని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, కక్షసాధింపు ధోరణిలో ప్రభుత్వం నడుస్తోందని మండిపడ్డారు. (మిగతా 2లో)

# ఆలయాలవద్ద జాగ్రత్త

### కార్తీకమాసంలో ఆలయాలకు భక్తుల రద్దీ
### కార్తీక పౌర్ణమితో పెరగనున్న భక్తులతాకిడి
### తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటి సిఎం సూచన



**అమరావతి, నవంబర్ 3 :**
పవిత్రమైన కార్తిక మాసం సందర్భంగా ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో కాకినాడ జిల్లా పరిధిలోని ప్రముఖ క్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. ఇటీవలి శ్రీకాఉళం ఘటన నేపథ్యంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయా ఆలయాల్లో రద్దీకి అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, భద్రతాపరమైన అంశాలపై అధికారులు (మిగతా 2లో)

# జోగి బ్రదర్స్ నెల్లూరు జైలుకు

### భారీ బందోబస్తు మధ్య తరలించిన పోలీసులు

**అమరావతి, నవంబర్ 3 :**
కల్తీ మద్యం కేసులో అరెస్ట్ అయిన మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన బ్రదర్ రామును నెల్లూరు సెంట్రల్ జైలుకు పోలీసులు సోమవారం తరలించారు. తెల్లవారుజామున న్యాయాధికారి రిమాండ్ విధించిన అనంతరం జోగి రమేశ్ ఆయన సోదరుడు రామును విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. అయితే, కోర్టు ఆదేశాల మేరకు జోగి సోదరులని మధ్యాహ్నం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రత్యేక ఎస్కార్ట్‌తో జోగి బ్రదర్స్‌ను పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. తామే నకిలీ మద్యం వ్యవహారాన్ని వెలికి తీయించామని.. మేం లేకపోతే కూటమి (మిగతా 2లో)



# అనాథ్థలైన చిన్నారులు

### ప్రమాదంలో తల్లిదండ్రులు మృతి.. దిక్కులేని వారైన చిన్నారులు

**రంగారెడ్డి, నవంబర్ 3 :**
చేవెళ్ల సమీపంలో 19 మందిని కబళించిన రోడ్డు ప్రమాదం..పలు కుటుంబాలను చిన్నాభిన్నం చేసింది. ఇద్దరు చిన్నారులకు తల్లిద్రండులను దూరం చేసి అనాథలుగా మార్చింది. ఈ ప్రమాదంలో వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్‌కు చెందిన భార్యాభర్తలు బండప్ప, లక్ష్మి మృతి చెందారు. దీంతో వారి కుమార్తెలు భవాని, శివలీల ఒంటరి గా మిగిలిపోయారు. తల్లిదండ్రుల మృతితో చిన్నారులు శోకసంద్రంలో మునిగి పోయారు. ఈ ప్రమాదంలో ఓ బాలుడి తల్లి చనిపోగా తండ్రికి గాయాలయ్యాయి. బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. గచ్చిబౌలిలో చదువుకుంటున్న ఓ యువతి ప్రమాదంలో చనిపోవడంతో వారి కుటుంబసభ్యులు బోరున విలపించారు. ఆదివారం సెలవు కావడంతో ఇంటికి వచ్చిందని.. తిరిగి వెళ్లేటప్పుడు ఈ ప్రమాదం జరిగిందని కన్నీరుమున్నీరయ్యారు.



# ఆదరణ - 3..వస్తోంది

### వెయ్యి కోట్ల నిధులు కేటాయింపులు
### బిసి సంక్షేమ శాఖా మంత్రి సవిత



**అమరావతి, నవంబర్ 3 :**
త్వరలో ఆదరణ-3 పథకం అమలు చేయబోతున్నట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత వెల్లడించారు. అలానే ఈ పథకానికి రూ. వెయ్యి కోట్లు వెచ్చించబోతున్నట్లు మంత్రి సవిత చెప్పారు.ఆదరణ-3 (మిగతా 2లో)

# 20వేల కోట్లతో హిందూజ ఓకె

### లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీ .... పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు




**లండన్, నవంబర్ 3 :**
లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీగా గడిపారు. పలువురు పారిశ్రామికవేత్తలతో వరుసగా భేటీలు అయ్యారు. ఏపీకి పెట్టుబడులు ఆహ్వానించేందుకు లండన్ పారిశ్రామికవేత్తల తో ఆంధప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరుసగా సమావేశాలు నిర్వహించారు. లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్లడ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం భేటీ అయ్యారు. లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థ అతిపెద్ద విద్యుత్ సరఫరాదారుగా ఉంది. ఈ నేపథ్యంలో పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతి, విశాఖపట్నంలలో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎం వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు స్పష్టం చేశారు సీఎం. 160 గిగావాట్లు గ్రీన్‌ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని వెల్లడించారు. అలాగే. విద్యుత్ రంగంలో ప్రభుత్వ పాలసీలు వివరించారుముఖ్యమంత్రి. ఈ రంగంలో ఏపీ నిర్దేశిరచుకున్న మన లక్ష్యాలను వెల్లడించారు ముఖ్యమంత్రి. ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్లడ్‌ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. ఇకపోతే యూకే పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు హిందుజా గ్రూప్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థ నిర్ణయించింది. విశాఖలో హిందుజా పవర్‌ప్లాంట్ సామర్థ్యాన్ని 1,600 మెగా వాట్లు పెంచడం, రాయలసీమ విద్యుత్ ఎ÷-లాంట్లు, మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్, ఏపీ వ్యాప్తంగా విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ఆ సంస్థ దశవారీగా పెట్టుబడులు పెట్టనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, హిందుజా గ్రూప్ మధ్య ఒప్పందం కుదిరింది.



# మృత్యు ఘోష.. రోడ్డు ప్రమాదంలో 19మంది మృతి

**హైదరాబాద్, నవంబర్ 3 :**



రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్–బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. పోస్టు మార్టం పూర్తి చేసిన మృత దేహాలను వారి కుటుంబీకులకు అప్పగించారు. సంఘటనపై ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# జోగి..నెల్లూరు జైలుకు..

(మొదటి పేజి (తరువాయి)

ప్రభుత్వం నీరుగార్చేది అంటూ ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం యూనిట్, సీసాలను స్వాధీనం చేసుకున్న సమయంలో మాజీ మంత్రి జోగి రమేష్ అక్కడకు వచ్చి నానా యాగీ చేశారు. చివరకు ఆయన పాత్ర బయట పడడంతో ఆదివారం అరెస్టయ్యారు. గత నెల 6న ఇబ్రహీంపట్నంలోని జనార్దన్‌రావుకు చెందిన పాత ఏఎన్ఆర్ బార్‌లో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేసి నకిలీ మద్యం తయారీ గుట్టురట్టు చేశారు. ఆ సమయంలో జోగి.. తన అనుచరులను వెంటబెట్టుకుని అక్కడకు వచ్చారు. నానా హడావుడి చేశారు. నకిలీ మద్యం డంపు వెలుగులోకి వచ్చేందుకు తామే కారణమని చెప్పుకొచ్చారు. ఈ వ్యవహారంలో తనకున్న లింకులను దాచి పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించారు. పెద్దఎత్తున ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. నారా వారి సారా అంటూ చలోక్తులు విసిరారు. ప్రభుత్వమే నకిలీ మద్యం తయారు చేయిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రధాన నిందితుడు జనార్దన్‌రావు లొంగుబాటుతో జోగి రమేష్ వ్యవహారమంతా బయటకు వచ్చింది. మద్యం తయారీ ముడిసరకులను స్వాధీనం చేసుకునే సమయంలోనూ ఎక్సైజ్ పోలీసుల విధులకు జోగి రమేష్ ఆటంకం కలిగించారు. చివరకు వారి ఫిర్యాదుతో ఆయనపై ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది.

# ఆదరణ -3 ..వస్తోంది

(మొదటి పేజి (తరువాయి)

పథకం అమలుపై మంత్రి సవిత కీలక ప్రకటన చేశారు. విజయవాడలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఆదరణ–3 పథకం అమలుపై బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. నకిలీ మద్యం కేసుపై కూడా మంత్రి సవిత స్పందించారు. ఈ కేసుపై వైసీపీ సీబీఐ విచారణ కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 'బాబాయి గొడ్డలిపోటు'పై సీబీఐ దర్యాప్తును వైసీపీ ఎందుకు కోరట్లేదని ఆమె ప్రశ్నించారు. ఆదరణ–3 పథకం అమలు చేయాలని ఇప్పటికే కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో కులవృత్తిదారులకు అవసరమయ్యే అత్యాధునిక పరికరాలను ఎంపిక చేసుకునేందుకు ఈ పథకం ఉపయోగపడనుంది. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఆదరణ–2లో రాష్ట్రస్థాయిలో పరికరాలను ఎంపిక చేసి ఆ తర్వాత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అయితే ఆదరణ–3లో భాగంగా లబ్ధిదారులే తమకు కావాల్సిన పరికరాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించింది. ఆదరణ–2 సమయంలో 90శాతం రాయితీతో పరికరాలను అందజేస్తారు.. మిగిలిన 10శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుంది. ఆదరణ–3లో కూడా ఇదే విధానం ఉంచనున్నట్లు తెలుస్తోంది.

# ఉపాధికల్పన, అభివృద్ధి లక్ష్యం

(మొదటి పేజి (తరువాయి)

విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందని వివరించారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకత్వం ఉందని చెప్పారు. విలేకర్ల సమావేశంలో మంత్రులు కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్ కూడా పాల్గొన్నారు. విశాఖపట్నం వేదికగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 300 మంది పారిశ్రామికవేత్తలు తరలి రానున్నారన్నారు. ఈ సదస్సులో 410 ఒప్పందాలపై సంతకాలు చేయబోతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు కేవలం కంపెనీలను ఆహ్వానించడమే కాదని.. అక్కడ ఎకో సిస్టం క్రియేట్ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఏపీకి నవంబర్ మాసంలో పలు ప్రాజెక్టులు రాబోతున్నా యని చెప్పారు. ప్రోత్సాహకాల అంశంలో ఏపీతో పొరుగు రాష్ట్రాలు పోటీ పడవచ్చునని పేర్కొన్నారు. దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతుందని ఆయన వివరించారు. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని గుర్తు చేశారు. నెల్లూరులో బీపీసీఎల్ సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని, అందుకోసం పోటీపడి పని చేస్తున్నామని చెప్పారు. గత 16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్ల ఏపీకి పెట్టుబడుల వెల్లువ సాధ్యమవుతోందని చెప్పారు. అనకాపల్లిలో ఆర్సెల్లార్ మిత్తల్ రూ.1.5 లక్షల కోట్లు, విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టబోతున్నట్లు చెప్పారు. దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతోంది. నెల్లూరులో బీపీసీఎల్ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెడుతోంది. ఎన్టీపీసీ రూ.1.60 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతోంది. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. పెట్టుబడుల ఆకర్షణకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చాం. పోటీపడి పెట్టుబడులు సాధిస్తున్నాం. అనుభవం, సమర్థ నాయకత్వం ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఆర్సెల్లార్ మిత్తల్ పెట్టుబడుల కోసం ప్రధాని మోదీని చంద్రబాబు 2 సార్లు కలిశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించబోయే సీఐఐ సమ్మిట్‌కు పలువురు కేంద్ర మంత్రులు, పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. 45 దేశాల నుంచి 300 మంది పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. 410కి పైగా ఒప్పందాలు జరగనున్నాయి. ఇన్వెస్టర్లు, ప్రభుత్వం, ప్రజలు కలిస్తేనే.. ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టగలం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఆగిపోవట్లేదు.. ఇంకా సాధించాలని నారా లోకేశ్ అన్నారు. కులం, మతం పేరిట వైకాపా విద్వేషాలు రెచ్చగొడుతోంది. గూగుల్ పెట్టుబడులపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేశారు. విశాఖలో చెట్లు పెరగవని అక్కడి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. పెట్టుబడులకు వైకాపా నేతలు సిఫార్సు చేసినా అంగీకరిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం ముందుకొస్తే.. కలిసికట్టుగా ముందుకెళ్దాం. ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత రాష్ట్రాభివృద్ధే మన ధ్యేయం కావాల లోకేశ్ అన్నారు. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా సీఐఐ భాగస్వామ్య సదస్సును చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి పలు కంపెనీ ప్రతినిధులు, వివిధ సంస్థల సీఈవోలతోపాటు ఉన్నతాధికారుల బృందాలు భారీగా తరలిరానున్నాయి. అందుకు తగిన ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం చేపట్టింది. ఈ భాగస్వామ్య సదస్సు విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తుంది. రోవైపు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, పి. నారాయణ వేర్వేరుగా వివిధ దేశాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల ఉన్నతాధికారులు, వివిధ సంస్థల సీఈవోలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఆ క్రమంలో ఏపీ రాజధాని అమరావతితోపాటు రాష్ట్రాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వారికి సోదాహరణగా వివరించారు. అలాగే నవంబర్‌లో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని వారిని కోరారు. ఈ నేపథ్యంలో ఈ సదస్సుకు భారీగా పలు దేశాల ప్రతినిధులు తరలి రానున్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం

(మొదటి పేజి (తరువాయి)

ప్రజల ఆకాంక్షల మేరకు ఏ ప్రభుత్వాలు అయినా పనిచేస్తాయి.. మానిఫెస్టోలు అమలు చేయటంతో పాటు వ్యవస్థలకు అనుగుణంగా పనిచేయాలి.. కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యవస్థలను గాలికి వదిలేసింది.. ప్రభుత్వమే నేరస్వభావం కలిగి ప్రత్యర్థి పార్టీల నేతలను టార్గెట్ చేస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితులు లేవు.. ప్రభుత్వం లోని పెద్దలే ఆర్గనైజ్డ్ క్రైమ్ కు పాల్పడుతున్నారు.. శాంతిభద్రతల పరిరక్షణ విషయం డొల్లగా మారిపోయింది.. చంద్రబాబు పొలిటికల్ గవర్నెన్స్ వికృత రూపంలోకి వెళ్ళిపోయింది.. మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ తో వీరి వికృత చేష్టలు పీక్ స్టేజ్ కు వెళ్లాయి.. అసలు ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుందని చూపించిన వ్యక్తిపై కేసులు పెట్టారు అంటూ మండిపడ్డారు.. నకిలీ మద్యం తయారు చేసి అమ్మే బ్యాచ్ ని పట్టుకున్నారు.. ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర తర్వాత కూడా మా నేతలపై నెపాన్ని వేయటం శోచనీయం అన్నారు సజ్జల.. టీడీపీ నేత జయచంద్రారెడ్డి ప్రత్యక్ష ప్రమేయంపై సాక్ష్యాధారాలు ఉన్నాయి.. టీడీపీ వాళ్ల పాత్ర క్లియర్ గా కనిపిస్తున్నా తిరిగి వైసీపీ నేతలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాపై అనేక ఆధార రహిత ఆరోపణలు చేశారు.. సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెట్టారు.. లడ్డూ కల్తీ అంటూ దాన్ని వివాదం చేశారు.. టీడీపీ గ్రూపుల్లో గొడవలతో జంట హత్యలు జరిగినా మా పార్టీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై కేసులు పెట్టారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. సోషల్ మీడియా కేసులో గంజాయి పెట్టి అక్రమ అరెస్టులు చేయటంతో హైకోర్టు కూడా మొట్టికాయలు వేసిందన్నారు సజ్జల.. తుని మైనర్ బాలికపై టీడీపీ నేత అత్యాచారానికి పాల్పడ్డ ఘటనలో నిందితుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు అన్నారు.. ఆ కేసుతో సంబంధం లేకపోయినా వైసీపీ కార్యకర్తలను స్టేషన్ కి పిలిచి ఇబ్బందులు పెడుతున్నారు.. తప్పు జరిగిన చోట యాక్షన్ తీసుకోకుండా సంబంధం లేని చోట మా పార్టీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు.. నకిలీ మద్యం తయారు చేసింది టీడీపీ నేతలు అని అన్నీ ఆధారాలు ఉన్నాయి.. అయినా అసంబద్ధంగా జోగి రమేష్ ను అరెస్ట్ చేశారు.. కేసు కోర్టుల్లో నిలిచినా.. లేకపోయినా కొన్నాళ్లు వైసీపీ వాళ్లను జైళ్లలో పెట్టొచ్చని ఆరాట పడుతున్నారు. జయచంద్రారెడ్డి గత ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేశారని అందరికీ తెలుసు.. ఆయన మనుషులే నకిలీ మద్యం ఫ్యాక్టరీలు నడిపి వాళ్ల షాపుల్లోనే అమ్మకాలు జరిగాయని ఆధారాలు ఉన్నాయి.. జయచంద్రారెడ్డి, జనార్ధన్ ఇద్దరికీ ఆఫ్రికాలో వ్యాపారాలు ఉన్నాయి.. ఎలక్షన్ అఫిడవిట్ లో కూడా జయచంద్రారెడ్డి తనకు ఆఫ్రికాలో వ్యాపారాలు ఉన్నాయని స్పష్టంగా ఇచ్చారని తెలిపారు.. రాష్ట్రంలో మద్యం విచ్చలవిడిగా ఉందని చంద్రబాబు ఒప్పుకున్నారు.. కట్టుదిట్టం చేస్తామని చెప్పారే కానీ పట్టించుకోలేదన్నారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం మద్యం షాపులు పొందిన టీడీపీ వ్యక్తుల చేతుల్లోకి వెళు ్తంది.. జోగి రమేష్ అరెస్ట్ వ్యవహారం అసలు నియంతల పాలనలో కూడా ఉండదు అన్నారు. రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ పాలనలో వ్యవస్థలు నీరుగారిపోతున్నాయి.. తమ స్వప్రయోజనాల కోసం ప్రత్యర్థుల గొంతుక వినిపించకూడదు అని ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు.. గతంలో లేని విధంగా లోకేష్ నేతృత్వంలో విధ్వంసపాలన జరుగుతుంది.. కేవలం వాంగ్మూలాల ఆధారంగా తమకు ఇష్టం వచ్చినవారిని ఇష్టం వచ్చినన్ని రోజులు జైల్లో ఉంచుతున్నారు.. ఒక్కొక్క ఇష్యూను డైవర్ట్ చేయటానికి ఒక్కొక్క వైసీపీ నేతను టా÷–గ్గ÷ట్ చేసి అరెస్టులు చేశారు.. ఎవరి మీద కోపం ఉంటే వాళ్ల అరెస్టులు కొనసాగుతున్నాయి.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు నారా వారి కొత్త చట్టంలా మారింది.. జోగి రమేష్ ఇంట్లో పెన్ డ్రైవ్ లు, హార్డ్ డిస్క్ లు దొరికాయని చెప్తున్నారు.. చట్టాన్ని పూర్తిగా మిస్ యూజ్ చేస్తున్నారు.. నేరం చేయకున్నా శిక్షకు గురవుతున్నారు.. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో నకిలీ మద్యం నడుస్తూనే ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

# అమెరికా అణ్వస్త్ర ప్రయోగాలు

## సమర్థించుకున్న అధ్యక్షుడు ట్రంప్
## పాక్ కూడా పరీక్షలు చేసిందంటూ వ్యాఖ్యలు



**వాషింగ్టన్, నవంబర్ 3 :**

మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సవాల్ విసిరారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ (ఆనీనిజీటె ఄసబీపూ) ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలా కాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలి పోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం అని ట్రంప్ వెల్లడించారు. రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మావద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు. కానీ, అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చించా అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఎప్పుడు, ఎక్కడ ఈ పరీక్షలు నిర్వహించనున్నారన్న విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో ఇటీవల చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి ముందు 'ట్రూత్ సోషల్'లో దీనిపై పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణు సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమాన స్థాయికి చేరుకునే అవకాశముంది. అందుకే మన దేశం మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిన సమయం వచ్చింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేశానని ట్రంప్ తెలిపారు.

### చైనాపై ట్రంప్ మళ్లీ పాతపాటే....

ఇటీవలే దక్షిణ కొరియా వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. ఆరేళ్ల తర్వాత ఇద్దరూ కలిశారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌ను ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు. గొప్ప నాయకుడు అంటూ కొనియాడారు. సమావేశం తర్వాత 10 శాతం సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కూడా ట్రంప్ ప్రకటించారు. కానీ ఇంతలోనే ఏమైందో.. ఏమో తెలియదు గానీ.. తాజాగా చైనాకు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుతున్నాయనుకుంటున్న సమయంలో హెచ్చరికలు జారీ చేశారు. తైవాన్‌పై దాడిచేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు ఆ దేశ ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. ఆదివారం సీబీఎస్ న్యూస్‌తో '60 మినిట్స్' ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా తైవాన్‌పై చైనా దాడి చేస్తే అమెరికా సైన్యం పాల్గొంటుందా..? అని ప్రశ్న ఎదురైంది. 'ఇక్కడ నేను ఎలాంటి రహస్యాలు చెప్పలేను. అలాంటిది ఏదైనా జరిగితే మీకే ఆ విషయాలు తెలుస్తాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంతకాలం మేం ఏమీ చేయబోమని వారు చెప్పారు. ఎందుకంటే వారికి పరిణామాలు ఎలా ఉంటాయో తెలుసు. అని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం దక్షిణ కొరియా వేదికగా ట్రంప్, జిన్‌పింగ్ సమావేశం అయ్యారు. రెండు గంటల పాటు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. చైనాపై టారిఫ్‌లను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. కానీ ఇంతలోనే ట్రంప్ స్వరం మారింది. కొద్దిరోజులకే ఏం జరిగిందో.. ఏంటో తెలియని పరిస్థితి.

# కాశీబుగ్గ ఘటనలో బాధ్యులెవరు

## ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా ఉందిముందే పోలీసులు ఎందుకు రాలేదు.?
## ప్రజల్లో ఇప్పుడు ఇదే చర్చ



**శ్రీశైలం, నవంబర్ 3 :**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఘటనలో నేరం నిర్వాహకు లపై తోసేసి చేతులు దులుపుకున్న యంత్రాంగం తీరు సరికాదు. సాధారణంగా జన సమూహాలు పోగయ్యేచోట ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుంది. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ చర్యలకి ఎన్నోసార్లు ఎంతోమంది ఇబ్బందులు పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక ఆలయాల్లో జరిగే విశేష క్రతువులప్పుడు పాలకుల ఆదేశాలతో అధికారులు తమ సిబ్బందిని సమాయత్తం చేయడం కనిపిస్తుంది. కనీ ఇక్కడ అలాంటిదేమీ జరగలేదు. అది ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే ఆలయం. కార్యక్రమం గురించి మాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. కాబట్టే ఈ ప్రమాదం జరిగిందని చేతులు దులుపుకోవడం ప్రజా సంరక్షణ పట్ల పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. తిరుపతి ఘటన మరువక ముందే తాజాగా శ్రీకాకుళం లోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో దారుణం జరిగింది. మృతులంతా మహిళలు, పిల్లలు, వృద్ధులు. నిర్వాహకుల అలసత్వం, ప్రభుత్వ వైఫల్యం ఈ ఘటనలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. 2 ఎకరాల సొంత భూమిలో హరిముకుంద్ పండా ఈ ఆలయాన్ని ప్రారంభించారు. 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.20 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించారు. ఈ ఏడాది మే నుండే ఇక్కడ దర్శనాలు మొదలయ్యాయి. ఇంత తక్కువ సమయంలోనే ఆలయానికి ఇంత జనం పోటెత్తడానికి కారణమేంటి? 2 నుండి 3 వేల లోపు భక్తులకి మాత్రమే అవకాశమున్న ఆలయానికి 15 వేలకి మించి జనాలు ఎలా వచ్చారన్నది ముఖ్యం. శనివారం కార్తీక ఏకదాశి పర్వదినాన వేంకటేశ్వరున్ని దర్శించుకుంటే మీకు?' అంటూ సోషల్‌మీడియాలో విపరీత ప్రచారం చేశారు. ఆలయ నిర్మాణం గురించి గతంలో అనేకసార్లు విశేషంగా ప్రస్తావించారు. దీంతో స్వల్ప కాలంలోనే ఈ ఆలయం చిన్న తిరుపతిగా ప్రసిద్ధిలోకి వచ్చింది. ఇప్పుడు 'పవిత్ర దినం' అన్న ముద్ర అదనంగా తోడైంది. ఫలితంగా చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు, పిల్లలు, వృద్ధులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఇంత విస్తృతంగా ప్రచారం చేసిన ఆలయ నిర్వాహకులు అందుకు తగిన స్థాయిలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయలేదు. కనీసం ప్రైవేటు వాలంటీర్లతో రక్షణ చర్యలు కూడా చేపట్టలేదు. చివరకు పోలీసులకు కూడా సమాచారం ఇవ్వలేదు. దీంతో తొక్కిసలాట జరిగి 9మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం దానంతట అదే వచ్చిపడింది కాదు. నిర్వాహకులు, యంత్రాంగ లోపం ప్రధానంగా కనిపిస్తున్నాయి. వేకువజాము నుండే భక్తుల తాకిడి ఎక్కువైంది. అప్పటివరకు సందడిసందడిగా ఉన్న ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా సంభవించిన అనుకోని ప్రమాదంతో భీకర ఆర్తనాదాలు చుట్టుముట్టాయి. ఏడుపులు, పెడబొబ్బలతో జనాలు పరుగులు పెట్టారు. అయినవారి ఆచూకి కానరాక, ఊపిరాడని ఆ గుంపులోనే తమవాళ్లని వెతుక్కున్నారు చాలామంది. ఏం జరిగిందో అర్థంకాని అయోమయంలో అరుస్తూ, ఏడుస్తూ బయటికి పరుగెత్తారు అనేకమంది. పూలసజ్జలు, ఆరతిపళ్లేలు, పూజాద్రవ్యాలు ఎక్కడపడితే అక్కడ చిందరవందరంగా పడిఉన్నాయి. రెప్పపాటు కాలంలో అంతా అయిపోయింది. అభంశుభం తెలియని అమాయకులు, పిల్లల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దీనికి ఎవరు సమాధానం చెబుతారన్నది కావాలి.

# ఆలయాల వద్ద జాగ్రత్త.. పవన్ కళ్యాణ్



(మొదటి పేజి (తరువాయి)

సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులకు పుణ్య క్షేత్రాలు, దేవాలయాల్లో ఏర్పాట్లపై పవన్ దిశానిర్దేశం చేశారు. కాశీబుగ్గలో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో దేవాదాయ శాఖ ఆలయాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రసిద్ధ క్షేత్రాలతోపాటు ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నిర్వహణలో ఎన్ని ఆలయాలు ఉన్నాయో దేవాదాయ శాఖ అధికారులు నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తక్షణమే అందజేయాలని అన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ప్రాంగణంలో క్యూలైన్ల నిర్వహణ ఉండాలి. క్యూ లైన్లపైనా, ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీకి తగిన విధంగా తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, చెత్త పేరుకుపోకుండా పారిశుద్ధ్య నిర్వహణను స్థానిక సంస్థల యంత్రాంగం చేపట్టాలన్నారు. భక్తుల రద్దీని బట్టి ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ బస్సులు నడపాలి. రద్దీ సమయాల్లో ఆయా క్షేత్రాల మీదుగా వెళ్లే జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలి. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ఆలయాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. కాకినాడ జిల్లా పరిధిలో ప్రముఖ క్షేత్రాలైన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీ పాద గయ, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాల్లో కార్తీక మాసంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఆయా ఆలయాల్లోనూ భక్తుల రద్దీ విషయమై పర్యవేక్షణ చేయాలి. ఈ నెల 5న కార్తీక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆ మరుసటి రోజు ఉండే రద్దీని అంచనా వేసుకోవాలన్నారు. మరీ ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో భక్తుల సంఖ్య భక్తుల సంఖ్య ఊహించని విధంగా పెరుగుతోంది. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా దేవాదాయ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి.

## శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

**తాడిపత్రి. నవంబర్ 3:**
హరహర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తుల నామస్మరణతో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రం మారుమోగింది. శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో రెండవ కార్తీక సోమవారాన్ని పునస్కరించుకొని ఆలయంలో పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వేకువజామున నుంచే భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుఝామున 3గంటల నుంచే శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కైలాసగిరిలో చందనం అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిభక్తులకు దర్శనమిచ్చారు. క్యూలైన్లలలో బారులు తీరారు. ఆలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించి, దామోదర నోములు నోచుకున్నారు. అనంతపురం, నంద్యాల, కడప, కర్నూలు జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.


చందనం అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి


క్యూలైన్‌లో వేచివున్న భక్తులు

## భారత మహిళా క్రికెట్ జట్టు విశ్వవిజేతగా నిలిచినందుకు సంబరాలు

**తాడిపత్రి, నవంబర్ 3:**
ఐసీసీ మహిళల వన్డే క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించిన సందర్భంగా సోమవారం తాడిపత్రి పట్టణంలో సంబరాలు అంబరాన్ని తాకాయు. స్థానిక గాంధీ సర్కిల్‌లో మహిళలు జాతీయ జెండాలను చేతబట్టి భారత్ మాతాకి జై అంటూ నినాదాల చేస్తూ వేడుకలు నిర్వహించారు. శాసనభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి మహిళా కౌన్సిలర్లతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ మహిళల ప్రపంచ కప్ క్రికెట్‌లో భారత మహిళల జట్టు సువర్ణాధ్యాయాన్ని లిఖించిందన్నారు. 2005, 2017లో వరల్డ్‌కప్‌ను అందుకోవడం అడుగు దూరంలో ఆగిపోయిందని, ఈసారి ఆకళను సుసాధ్యం చేశారన్నారు. భారత మహిళ క్రికెట్ జట్టు వరల్డ్ కప్పు సాధించిన సందర్భంగా తాడిపత్రిలో మహిళలను ప్రోత్సహించేందుకు జనవరి నెలలో తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో మహిళా సీనియర్, జూనియర్ విభాగాల టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. ఇందుకు మహిళలు, బాలికలు సిద్ధం కావాలన్నారు. ఈ టోర్నమెంట్స్‌లో పాల్గొన్న క్రీడాకారులు పైస్థాయికి వెళ్లడానికి శిక్షణలో భాగంగానే ఈ టోర్నమెంట్స్ నిర్వహిస్తామన్నారు.



మహిళా కౌన్సిలర్లతో కేక్ కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి

## ఢిల్లీ సైన్స్ మేళాకు హనకనహాల్ విద్యార్థిని గీతారెడ్డి

### అభినందించిన హెచ్ఎం వేణుగోపాల్, గైడ్ టీచర్ మేడా ప్రసాద్, ఉపాధ్యాయ బృందం..

**బెళుగుప్ప, నవంబర్ 3:**
కనేకల్ మండలం హనకనహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పుట్లూరు గీతారెడ్డి ఈనెల6 నుంచి 8 వరకు ఢిల్లీలో జరిగే సైన్స్ సెమినార్ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వెళ్లనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. వేణుగోపాల్ తెలిపారు. ఢిల్లీలో జరిగే అంతరిక్ష శాస్త్రం - గ్లోబల్ లెర్నింగ్ ఆపర్చునిటీ అనే కార్యక్రమంలో ప్రతి జిల్లా నుంచి ఇద్దరు చురుకైన విద్యార్థులకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలమేరకు రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ వారు పాల్గొనే అవకాశం కల్పించింది. ఆ అవకాశాన్ని హనకనహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినికి దక్కడం సంతోషంగా ఉందని హెచ్ఎం వేణుగోపాల్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులకు అక్కడి ప్రముఖ సైన్స్ కేంద్రాలు, సైన్స్ మ్యూజియం, రష్యన్ సెంటర్ ఆఫ్ సైన్స్, నెహ్రూ ప్లానిటోరియం లాంటి ప్రఖ్యాత విజ్ఞాన ప్రదేశాలను విద్యార్థులు సందర్శించే అవకాశం కల్పిస్తారన్నారు. సైన్స్ పట్ల ఆసక్తి, వివిధ సందర్భాల్లో నిర్వహించిన సైన్స్ కార్యక్రమాల్లో పాఠశాల విద్యార్థిని గీతా రెడ్డి భాగస్వామ్య నేపథ్యం పరిశీలించి ఈ జాతీయ స్థాయి కార్యక్రమానికి ఎంపిక చేశారన్నారు. నాసా కేంద్రంలో పని చేసే ప్రముఖ ఇంజినీర్‌తో ముఖాముఖి చర్చలోనూ పాల్గొంటారన్నారు. జాతీయ స్థాయి కార్యక్రమాలకు ఎంపికైన గీతారెడ్డిని సైన్స్ ఉపాధ్యాయులు చంద్రమునయ్య, మేడా ప్రసాద్ మరియు ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రవీంద్ర, శ్రీనివాసరావు, ప్రసన్న లక్ష్మీ, ఆది నారాయణ, సరిత, నాగిరెడ్డి అభినందించారు. గీతారెడ్డి ఈ విద్యా సంవత్సరంలో జరిగిన వారధి ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే పీసీ పీయన్డీటీ చట్టం అవగాహన, అమలు, నూతన పోకడలు అనే అంశంపై జరిగిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచింది. గత ఏడాది సదరన్ ఇండియా సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలలో జిల్లా, రాష్ట్ర స్థాయి లో ప్రథమ స్థానంలో నిలిచి పాండిచ్చేరి లో జరిగిన జాతీయ స్థాయి సదరన్ ఇండియా సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలలో పాల్గొని ప్రత్యేక బహుమతి గెలుపొందింది. గత ఏడాది లో జరిగిన జిల్లా స్థాయిలో బణహత్యల నిషేధ చట్టం, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, దుర్వ్యసనాలు వాటి పర్యవసానాలు వంటి వ్యాసరచన పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఢిల్లీలో జరగబోవు జాతీయస్థాయి సైన్స్ సెమినార్ లో కూడా గీతారెడ్డి ఉత్తమ అత్యంత ప్రతిభను కనబరిచాలని తమ ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.



హనకనహాళ్ హైస్కూలు విద్యార్థిని పుట్లూరు గీతారెడ్డి


గీతారెడ్డిని అభినందిస్తున్న హెచ్ఎం వేణుగోపాల్, గైడ్ టీచర్ మేడా ప్రసాద్, ఉపాధ్యాయ బృందం

## లక్ష్యంపల్లిలో వైసీపీ కోటి సంతకాల సేకరణ

**యాడికి, నవంబర్ 3:**
ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యాడికి మండల పరిధిలోని చందన లక్ష్యంపల్లి గ్రామంలో వైకాపా నేతలు పోస్టర్ విడుదల చేసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, వైసిపి వ్యవస్థాపకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, తాడిపత్రి ఇంచార్జ్ కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం లక్ష్యంపల్లి గ్రామంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మనాభ రెడ్డి, రవికిరణ్ రెడ్డి, జయరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, నాగేష్, శ్రీను, మోపిరెడ్డి, జగదీష్ రెడ్డి, కుమార్, లక్ష్యం పల్లి గ్రామ వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అభిమానులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.


కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు


కోటి సంతకాల పోస్టర్ విడుదల చేస్తున్న వైకాపా నేతలు

## శైవ క్షేత్రాల్లో కార్తీక సోమవారం విశేష పూజలు

**అనంతపురం కల్చరల, నవంబర్ 3 :**
కార్తీక మాసంలో రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని శైవ క్షేత్రాల్లో విశేష పూజలు నిర్వహించారు. శ్రీ శివ బాల యోగి మహరాజ్ ఆశ్రమం, శ్రీ అనంతేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ఉదయం 7.00 గంటల నుంచి భక్తులు స్వహస్తాలతో అనంతేశ్వర స్వామి వారికి పంచామృత సహిత ఏకవార రుద్రాభిషేకం, సుగంధ ద్రవ్యాలతో గంగాభిషేకం, రజిత బిల్వపత్రాలు, వివిధ రకాల పుష్పాలతో స్వామి


శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు


శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

వారికి అర్చన, అష్టోత్తరం నిర్వహించారు. ఈ కార్యక్రములో ఆలయ జూటూరు అరవింద్ , వైస్ ప్రెసిడెంటు రత్నగిరి దేవరాజ్ , సెక్రెటరీ కలువల మల్లికార్జున, ట్రెజరర్ సి.ఎస్.ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు .

1వ రోడ్డులోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా మంచు శివలింగమును ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి తెలిపారు. భక్తులు దీపాలు వెలిగించే సందర్భంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.

## శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, నవంబర్ 3:**
కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, శ్రీ రాజ రాజేశ్వరి దేవి అమ్మవార్లను శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కార్తీకదీపాలు వెలిగించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డిని సత్కరించారు. అనంతరం శ్రీ అయ్యప్ప స్వామిని ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


స్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి


కార్తీక దీపాలు వెలిగిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## కాంట్రాక్టర్లకు కాసులు.. ప్రయాణికులకు కష్టాలు..

### పెన్నానది కాజ్‌వే రోడ్డుపై భారీ రంధ్రం.. ఆదమరిస్తే ప్రాణాలు హరీమనాల్సిందే.. అధికారుల అలసత్వమా.. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా..

**పామిడి, నవంబర్ 3:**
అటు టిడిపి ఇటు వైసీపీ పాలనలో ప్రతిసారి కాజ్ వే రోడ్డు ధ్వంసం అవుతుండడంతో రెండు పార్టీల పాలకులు రూ.కోట్ల నిధులు వెచ్చించి మరమ్మతులు చేపడుతున్నప్పటికీ సంబంధిత అధికారుల అలసత్వమో.. లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమో.. ఏమో కానీ పనులను ముగించిన కొంతకాలానికే రోడ్డు చీలికలు ఏర్పడటం, రంధ్రాలు పడటం పరిపాటిగా మారుతోంది. ఈక్రమంలో నిరంతరం వాహనాల రాకపోకలతో రద్దీ అధికంగా ఉన్న పామిడి-కల్లూరు మధ్యనున్న పెన్నానది కాజ్ వే రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారబోతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పనులను చేపట్టిన కాంట్రాక్టర్లకు సంబంధిత అధికారులకు ప్రతిసారి పెన్నానది కాజ్ వే రోడ్డు పనులు కాసుల పంట కురిపిస్తుండగా పటిష్టమైన రోడ్డు నిర్మాణం మాత్రం జరగలేదంటూ పలువురు వాఖ్యానిస్తుండటం


ప్రమాదాలకు నిలయంగా మారబోతున్న పెన్నానది కాజ్ వే రోడ్డు


పెన్నానది కాజ్ వే రోడ్డుపై పెద్దపాటి రంధ్రం ఏర్పడిన దృశ్యం.

గమనార్హం. వస్త్ర వ్యాపార రంగంలో రెండవ ముంబాయిగా ప్రసిద్ధి గాంచిన పామిడికి వ్యాపారం నిమిత్తం వివిద ప్రాంతాల నుండి ప్రతిరోజూ వేలాదిమంది రాకపోకలు సాగిస్తున్నా క్రమంలో పెన్నానది కాజ్ వే రోడ్డుపై నిరంతరం ఆర్టీసీ బస్సులు ఆటోలు ప్రయివేట్ వాహనాల రద్దీ అధికం. దీంతో రోడ్డుకు పెద్దపాటి రంధ్రం ఏర్పడటంతో బస్సులు ఇతర వాహనాల డ్రైవర్లు ఏ మాత్రం ఆదమరిచినా ప్రయాణికుల ప్రాణాలు హరీమనాల్సిందే. ప్రస్తుత తరుణంలో పెన్నానది కాజ్ వే రోడ్డుకు పెద్దపాటి రంధ్రం ఏర్పడి ప్రమాదకరంగా మారినప్పటికీ సంబందిత అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తూన్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేస్తూ గగ్గోలు పెడుతున్న అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తూ చేతులు దులుపుకుంటున్నారే కానీ అసలు ప్రమాదాలే జరుగకుండా ముందస్తు చర్యలు దాఖలాలు లేవంటూ సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు పాలకులు స్పందించి పెద్దపాటి రంధ్రం ఏర్పడి ప్రమాదకరంగా మారిన పెన్నానది కాజ్ వే రోడ్డును నాణ్యతను పరిశీలించి పటిష్ఠమైన రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడుతూ ప్రయాణికుల ప్రాణాలకు భద్రతను కల్పించాల్సిన అవసరం ఎంతైనావుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.


భక్తులకు ఉసిరి మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఉచితంగా ఉసిరి మొక్కలు పంపిణీ

**అనంతపురం కల్చరల్, నవంబర్ 3:**
కార్తీక మాసం రెండవ సోమవారం స్థానిక శ్రీనివాస్ నగర్ శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో దాత హనుమంతు సహాయ సహకారాలతో 600 ఉసిరి మొక్కలను ఉచితంగా భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము మాట్లాడుతూ మహిళలు ఉత్సాహంగా ఉసిరి మొక్కలు తీసుకువెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవకులు ప్రసాద్, అనిల్, ముఖేష్, శివ , సురేష్ ,ప్రకాష్, శ్రీనివాస్ రావు, సుంకిరెడ్డి, నాగరాజు, రాజేష్ వీరితోపాటు సనాతధ ధర్మం కమిటీ సభ్యులు మహేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.



## చాతుర్మాస దీక్ష విరమణ జయప్రదం చేయండి

### శ్రీ రాజ మునీంద్ర గ్లోబల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రాజ మునీంద్రస్వామి..

**ఆత్మకూరు, నవంబర్ 3 :**
అనంతపురం కడప జిల్లాల భాగవత సమాజాల ఆధ్వర్యంలో వెలిదండ్ల దేవరకోనలో బుధవారం జరిగే కార్తీక పౌర్ణమి చాతుర్మాస దీక్ష విరమణ కార్యక్రమం జయప్రదం చేయాలని శ్రీ రాజమునీంద్ర గ్లోబల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రాజ మునీంద్ర స్వామి, భాగవత సమాచార అధ్యక్షులు నారాయణరెడ్డి కోరారు. తొలి ఏకాదశి మొదలు నాలుగు నెలల పాటు దేవరకోనలో చాతుర్మాస దీక్ష వ్రతం కొనసాగిందని, 5వ తేదీ దీక్షాంత సమారోప్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గత నాలుగు మాసాలుగా ఈ సందర్భంగా దేవరకోనలో ధార్మిక గ్రంథాల పఠణ శ్రవణ యజ్ఞం జరిగిందని తెలిపారు. ముగింపు కార్యక్రమానికి భాగవత పండితుడు మాజీ రాజ్యసభ సభ్యులు యన్ తులసి రెడ్డితోబాటు కొందరు స్వామీజీలు హాజరవుతున్నారని, ఈ సందర్భంగా ప్రముఖుల ఆధ్యాత్మిక ప్రసంగాలతో కార్యక్రమాన్ని ముగించనున్నట్లు వారు తెలిపారు. కనుక అనంతపురం కడప జిల్లాల భాగవత సమాజ ఉపన్యాసకులు ఈ కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి, నవంబర్ 3 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సోమవారం కోన ఉప్పలపాడు గ్రామానికి చెందిన కార్తీ ఏసన్న, ఎస్తేరమ్మ కుటుంబం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సొంతిళు ప్రారంభించి సంవత్సరం అయినందున, దానికి గుర్తుగా ఆశ్రమంలో ఉన్న వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమ పౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఆశీర్వదించి వారి కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు.


అగాపే ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

## ఇద్దరు మట్కా బీటర్ల అరెస్టు

### 52 వేల నగదు స్వాధీనం..

**గుత్తి, నవంబర్ 3:**
గుత్తి పట్టణ శివారులోని తాడిపత్రి రోడ్డు స్పందన ఫంక్షన్ హాల్ సమీపంలో మట్కా రాస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 52, 060 నగదు స్వాధీనం చేసుకున్నట్లు గుత్తి ఎస్పై సురేష్ తెలిపారు. గుత్తి పోలీస్ స్టేషన్ సిఐ రామారావు , ఎస్ఐ సురేష్ సిబ్బందితో దాడి చేసి మట్కా రాస్తున్న కంబగిరి, ఆంజనేయులును అరెస్టు చేసి నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. మట్కా చీటీలు, రూ.52,060 సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. కోర్టుకు హాజరు పరచగా మెజిస్ట్రేట్ రిమాండ్ కాదేశించినట్లు పోలీసులు తెలిపారు.


పోలీసులకు పట్టుబడిన మట్కాబీటర్లు


రోళ్ల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వీరేష్

## రోళ్ల ఎస్ఐగా వీరేష్ బాధ్యతల స్వీకరణ

**రోళ్ల, నవంబర్ 3 :**
స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా వీరేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అగళి స్టేషన్‌లో పనిచేస్తున్న వీరేష్ బదిలీపై రోళ్ల పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఈమేరకు అయన సోమవారం ఉదయం 7 గంటలకే బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న కె. వీరాంజనేయులు రొద్దంకు బదిలీపై వెళ్లారు. ఈసందర్భంగా ఎస్ఐ వీరేష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలో అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి నిఘా ఉంచుతామన్నారు. మండలంలో కర్ణాటక మద్యం అమ్మకాలకు తావులేకుండా చర్యలు చేపట్టుతామన్నారు.


ఆసుపత్రి ప్రార్సంభోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి రఘువీరారెడ్డి, జడ్పీటీసీ అనంతరాజు

## కంటిఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న జడ్పీటీసీ అనంతరాజు

**రోళ్ల, నవంబర్ 3 :**
నీలకంఠాపురంలో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి తో కలిసి జడ్పీటీసీ అనంతరాజు పాల్గొన్నారు. నీలకంఠాపురంలో పేదల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రారంభోత్సవం లో జడ్పీటీసీ అనంతరాజు, సీనియర్ న్యాయవాదులు నారాయణగౌడ్, అశ్వతనారాయణ తోపాటు మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి, న్యాయవాది రంగనాథ్, గుండప్ప, పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో ఎంతోమంది కంటి వెలుగు లేక చాలా ఇబ్బంది పడుతున్న సందర్భంలో ఇటువంటి గొప్ప ఆలోచన చేసి హాస్పిటల్ ను ప్రారంభించిన ఎన్.రఘువీరా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## హెచ్ఐవి బాధితులకు నిత్యావసర సరుకులు

**తలుపుల. నవంబర్ 3:**
మండల వ్యాప్తంగా ఉన్న 25 మంది హెచ్ఐవి బాధితులకు సోమవారం రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది. స్థానిక స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మన్సూర్ మాట్లాడుతూ తెలియక చేసిన పొరపాటు వల్ల ఈ వ్యాధి మీకు పడకుండా పోస్టికాహారం తీసుకుంటూ వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని సూచించారు. ఎల్లవేళలా మీకు ఫ్రెండ్స్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఎలాంటి సహకారమైనా అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, తలుపుల ప్రభుత్వ వైద్యుల లక్ష్మి నరసయ్య మరియు హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ.. యువకుడి మృతి

### మరో వ్యక్తి పరిస్థితి విషమం..

**ముదిగుబ్బ, నవంబర్ 3:**
ముదిగుబ్బ కు 3 కిలోమీటర్ల దూరంలో పులివెందుల రోడ్డులో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే... జెసిబి డ్రైవర్ గా పనిచేసే ముదిగుబ్బకు చెందిన సుబ్రమణ్యం (20) తన ద్విచక్ర వాహనంపై దొరిగల్లు కు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న దొరిగల్లు కు చెందిన నరేంద్రబాబు (40) ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. తక్షణమే 108 అంబులెన్స్ ద్వారా వారిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స అందించే లోగా సుబ్రమణ్యం మృతి చెందాడు. నరేంద్రబాబు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకుని ముదిగుబ్బ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.


మృతుడు సుబ్రహ్మణ్యం ( ఫైల్ ఫోటో)

# బ్యూటీ అండ్ వెల్‌నెస్ ఐటి విభాగంలో స్కిల్ డే వేడుకలు

### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ విజయకుమారి..

**అగళి, నవంబర్ 3 :**
స్థానిక ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో బ్యూటీ అండ్ వెల్‌నెస్,ఐటీ అండ్ టెక్నాలజీ విభాగం ప్రిన్సిపాల్ విజయకుమారి ఆధ్వర్యంలో స్కిల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభ,నైపుణ్యాలను ప్రదర్శించడం. విద్యార్థులు వివిధ కార్యక్రమాలు హెయిర్ స్టైలింగ్, ఫేషియల్, మేకప్, నేల్ ఆర్ట్, స్కిన్ కేర్ డెమోన్స్ట్రేషన్స్ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా బ్యూటీ రంగంలో ప్రాక్టికల్ జ్ఞానం అలాగే సృజనాత్మకత ఎంత ముఖ్యమో విద్యార్థులకు తెలియజేశారు. ఐటీ విభాగంలో విద్యార్థులు వివిధ కంప్యూటర్ ప్రెజెంటేషన్లు, డేటా ఎంట్రీ,డిజిటల్ డిజైన్,కోడింగ్, మరియు ఐటీ సేవల ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ విజయ కుమారి విద్యార్థుల కృషి, క్రమశిక్షణ,వృత్తి నైపుణ్యం పట్ల వారిని అభినందించారు. వొకేషనల్ ట్రైనర్ ఆర్.నాగరత్నమ్మ, చంద్రబాబు నాయుడు విద్యార్థులను మార్గనిర్దేశం చేస్తూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రిన్సిపాల్ విజయ కుమారి,ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


స్కిల్ డే వేడుకలో పాల్గొన్న ఉపాధ్యాయురాలు నాగరత్నమ్మ, విద్యార్థులు


మార్గదర్శనం చేస్తున్న ప్రిన్సిపాల్ విజయ్ కుమారి, ఉపాధ్యాయురాలు నాగరత్నమ్మ


పూజలు నిర్వహిస్తున్న టిడిపి నాయకులు. టిడిపి నాయకులను సన్మానించిన గ్రామస్తులు

# ఘనంగా వీరాంజనేయ స్వామి ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ఠ

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు ..

**రోళ్ల, నవంబర్ 3 :**
మండల పరిధిలోని టిడి గ్రామంలో నూతనంగా శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయాన్ని నిర్మించి భక్తిశ్రద్ధలతో మూల విరాట్‌ను ప్రతిష్ఠిచారు. ఉదయం నుంచి స్వామి వారికి సుప్రభాత సేవలు, వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరణ చేసి ప్రాణ ప్రతిష్ఠ హెూమం కుంకుమార్చన, పంచామృతాభిషేకం నిర్వహించారు. వేలాది మంది భక్తుల మధ్య విగ్రహ ప్రతిష్టాపన, ద్వజస్థంభం ప్రతిష్టించారు. గ్రామస్థుల ఐకమత్యంతో దాదాపు 26 లక్షల వ్యయం తో దేవాలయాన్ని నిర్మించి మూలవిరాట్ ను ప్రతిష్టించారు. ఈసందర్భంగా మహిళాలు భక్తిశ్రద్దలతో ఉపవాసదీక్ష తో జ్యోతులను ఊరేగింపుగా మేళతాళలతో వాయిద్యాల నడుమ దేవాలయం దగ్గరికి తీసుకువచ్చి ప్రదక్షిణ లు చేసి స్వామి వారికి జ్యోతులను అర్పించారు. ఈకార్యక్రమంలో హనుమంతనాథ స్వామీజీ,సంజయకుమార నంద స్వామీజీ పాల్గొన్నారు. మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, న్యాయవాది మంజునాథ్, యువ నాయకులు ఆనంద్, నాయకులు ముదుపేగౌడ్, తదితరులు పాల్గొన్నారు. వారికి గ్రామస్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప, జడ్పీటీసీ అనంతరాజు, మండల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, సర్పంచ్ సదాశివప్ప అలియాస్ రాజన్న ,న్యాయవాది రంగనాథ్, నగేష్,మహంతేష్, తదితరులు పాల్గొన్నారు. వారికి గ్రామస్థులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రతిష్టాపన కార్యక్రమంలో వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


నూతనంగా ప్రతిష్ఠించిన వీరాంజనేయ స్వామి మూలవిరాట్.


హెూమం నిర్వహిస్తున్న స్వామీజీలు


స్వామికి జ్యోతులు మోస్తున్న మహిళలు


దేవాలయంలో పూజలు నిర్వహిసున్న వైకాపా నాయకులు. వైకాపా నాయకులను సన్మానించిన గ్రామస్తులు

# శివనామ స్మరణలతో మార్మోగిన శివాలయాలు

**బత్తలపల్లి, నవంబర్ 3:**
కార్తీకమాసం పుణ్యప్రదమైన రోజుల్లో ఒకటైన రెండవ సోమవారం మండలంలోని శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణలతో, శంఖారావాలతో ఆలయాలు మార్మోగాయి.?ప్రముఖ పుణ్యక్షేత్రాలైన సంఘమేశ్వరక్షేత్రం, కాటి కోటేశ్వరక్షేత్రంలతో పాటు బత్తలపల్లిలోని శ్రీలలితా త్రిపుర సుందరీ సమేతా ఓంకారేశ్వరుని ఆలయం, డి. చెర్లోపల్లిలోని సిద్దేశ్వరాలయం వంటి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివునికి అందంగా ముస్తాబు చేసి భక్తులను దర్శనానికి అనుమతించారు.?బత్తలపల్లి ఓంకారేశ్వరుని ఆలయంలో అర్చకులు కేశవస్వామి ఆధ్వర్యంలో భస్మాభిషేకం, బిల్వార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. అనంతరం భక్తుల జయజయధ్వానాల మధ్య ఆకాశదీపం వెలిగించారు. మహిళలు ఆలయ సముదాయంలో పిండి ముగ్గులు వేసి, ఉసిరి, నిమ్మపండు తొక్కల్లో దీపారాధన చేసి భక్తిని చాటుకున్నారు. ఆలయాల నిర్వహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.




విశేష పూజలు అందుకుంటున్న పరమశివుడు


ఓంకారేశ్వర ఆలయంలో ఆకాశదీపం వెలిగిస్తున్న భక్తులు. ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

## ఘనంగా శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామికి కార్తీక సోమవారం విశేష పూజలు

**అగళి, నవంబర్ 3:**
మండల పరిధిలోని నరసంబూది గ్రామంలో వెలసిన చారిత్రాత్మక శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి దేవాలయంలో కార్తీక సోమవారం త్రయోదశిని పురస్కరించుకొని అర్చకులు ఉదయమే స్వామి వారి మూలవిరాట్ కు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి వస్త్రాభరణాలు ధరింపజేసి రంగురంగుల పూలతో పూలమాలలతో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు గావించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఇందులో భాగంగా గ్రామంలోని మహిళా భక్తులు దీపోత్సవాలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపించారు,ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. కార్తీక సోమవారం త్రయోదశి సందర్భంగా ఆలయంలో కార్తీకదీపాలు వెలిగించి మహిళా భక్తులు తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.


ప్రత్యేక అలంకరణలో శ్రీవారి దర్శనం


ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న చిన్నారులు


## శ్మశానవాటికల సమస్యలపై సిపిఐ నిరసన

**బత్తలపల్లి, నవంబర్ 3:**
గ్రామీణ ప్రాంతాల్లో శ్మశానవాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యను పరిష్కరించాలని సీపీఐ నాయకులు నిరసన తెలిపారు. శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం బత్తలపల్లి తహసీల్దార్ కార్యాలయం నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ స్వర్ణలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ మండల కేంద్రమైన బత్తలపల్లిలోనూ, మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో స్మశాన వాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బత్తలపల్లిలో ఇప్పుడు ఉన్నటువంటి స్మశన వాటిక కొద్దిగా ఆర్ అండ్ బి స్థలం కాగా, మరికొంత అన్యక్రాంతం కావడంతో రోడ్డులోనే మృతదేహాలను పూడ్చేటువంటి పరిస్థితి నెలకొందన్నారు. జనాభా ప్రాతిపదికన స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, అదేవిధంగా మండలంలో చాలా గ్రామాల్లో స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా స్మశాన వాటికలకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కమతం కాటమయ్య, సీపీఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, సహాయ కార్యదర్శి ఓబిలేసు, గోగుల సన్నపెద్దన్న. ధర్మవరం పట్టణ కార్యదర్శి రవి, సహాయ కార్యదర్శి రమణ, మండల కార్యవర్గసభ్యులు ఓబిలేసు, బత్తల నాగభూషణ, నారాయణ, జయమ్మ, సత్యప్ప, గంగాధర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇఓ శ్రీధర్

**రోళ్ల, నవంబర్ 3 :**
మండలంలోని హెూటేబెట్ట పాఠశాలను ఎంఇఓ శ్రీధర్ సోమవారం సందర్శించారు. ఉపాధ్యాయుల , విద్యార్థుల హాజరును పరిశీలించారు.ఎఫ్ ఎ -2 అసెస్మెంట్స్ ను పరిశీలించారు. ఎఫ్ ఎ -2 మార్కులు నమోదు ఆన్లైన్ లో , పిల్లల ప్రోగ్రెస్ కార్డులో ఎంటర్ చేయాలని తెలియజేశారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్

## శివాలయాలలో విశేష పూజలు భజనలు ప్రవచనాలు

**అగళి, నవంబర్ 3 :**
మండలంలోని శివాలయాలలో కార్తీక మాసం రెండవ సోమవారం పురస్కరించుకొని ఉదయం 7 గంటల నుంచి భక్తుల స్వహస్తములతో స్వామి వారికి పంచామృత సహిత ఏకవార రుద్రాభిషేకము సుగంధ ద్రవ్యములతో గంగాభిషేకము రజిత బిల్వపత్రము లతోను మరియు వివిధ రకాల పుష్పములతోను స్వామి వారికి అర్చన, అష్టోత్తరము నిర్వహించారు. గురువులు భజనలు ప్రవచనలు ద్వారా భక్తులకు హిత బోధనలు వినిపించారు. అనంతరం గురువులకు భక్తులు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు దీపాలు వెలిగించు సందర్భమున తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి అన్నదానం చేశారు.


భజన ,ప్రవచనం కార్యక్రమంలో పాల్గొన్న గురుస్వాములు, భక్తులు


కార్తీకదీపం వెలిగిస్తున్న మహిళ


ఊరేగింపుగా వస్తున్న వైకాపా నేతలు వై ప్రదీప్ రెడ్డి , నాయకులు

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రారంభం

**కౌతాళం, నవంబర్ 3:**
కౌతాళం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మసూత్ర లింగ ప్రతిష్ఠ, ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. అవతారం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం ఊరేగింపు నూతన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మసూత్ర లింగ దేవాలయానికి వెళ్లారు రామలింగేశ్వర స్వామి బ్రహ్మసూత్ర లింగ దర్శించుకున్న వేద పండితులు అర్చన పూజలు చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథ శ్రీ వై ప్రదిప్ రెడ్డి శ్రీ దేశాయ్ ప్రహ్లాద ఆచారి ఎంపీపీ బుజ్జి స్వామి సర్పంచ్ పాల్ దినకర్ ఆలయం వేద పండితులు దేవస్థానం పెద్దలు సంప్రదాయం ప్రకారం శాలువాతో పూలమాలతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కౌతాళం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి, ఎమ్మెల్యే పిఎ వెంకటరామరెడ్డి ,కౌతాళం సర్పంచ్ పాల్, దినకర్ ,వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, సమద్ మాజీ హై స్కూల్ చైర్మన్ వడ్డే రామ్ ,ఉమాపతి, వడ్డే చిన్న హుసేని, లింగారెడ్డి, నర్సిరెడ్డి పాలు రెడ్డిలి నందీశ్ రెడ్డి, మదిరి ఎంపీటీసీ మూకన్న, రామకృష్ణ, బస్తి నాగరాజ్ వడ్డే అంజి, ఎంపీపీ హైస్కూల్ చైర్మన్ ఈరన్న, ఎన్టీఆర్ నగర్ బాషా, వాలంటరీ రామకృష్ణ ,సోషల్ మీడియా కన్వీనర్ ఖాదర్ లింగ ఖలీల్ వడ్డే మహేష్, ఆలయ కమిటీ సభ్యులు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మసూత్ర లింగ దేవస్థానం పెద్దలు వై ప్రదీప్ రెడ్డి, దేశాయ్ ప్రహల్లాద ఆచారి వెంకట్రాంరెడ్డి సర్పంచ్ పాల్ దినకర్ ఎంపీపీ బుజ్జి స్వామిని సన్మానించారు


వైకాపా నేతలను సన్మానించిన దృశ్యం

# జిల్లా సమగ్ర అభివృద్ధికి 20 వేల కోట్ల నిధులు విడుదల చేయాలి
## ప్రజా గ్రీవెన్స్‌లో ఏఐవైఎఫ్ నేతల వినతి

**పెద్దకడబూరు, నవంబర్ 3 :**
వెనకబడిన కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రూ. వేల కోట్లు నిధులు విడుదల చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా గ్రీవెన్స్ లో తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ మాట్లాడుతూ వేదవతి గుండ్రేవుల ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఓర్వకల్ లో ఏర్పాటు అయ్యే నూతన పరిశ్రమలలో స్థానిక యువతకు 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా జీఓ తీసుకోరావాలని, లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఆందోళన చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు షేక్ మహమ్మద్ హుస్సేన్, సయ్యద్ జునెద్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.


ప్రజా గ్రీవెన్స్‌లో తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

# రెండవ పంటకు ఎల్లెల్సీ ద్వారా సాగునీరు అందించాలి
## డీసీ చైర్మన్ నరవ రమాకాంతరెడ్డి

**పెద్దకడబూరు, నవంబర్ 3 :**
రైతాంగానికి రెండవ పంటకు ఎల్లెల్సీ ద్వారా సాగునీరు అందించాలని డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ నరవ రమాకాంతరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆదోనిలో జరిగిన తుంగభద్ర ప్రాజెక్ట్ కమిటీ మీటింగ్ లో నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక వర్షాల వల్ల రైతాంగం చాలా నష్టపోయారన్నారు. కాబట్టి రెండో పంటకు ఎల్లెల్సీ ద్వారా సాగునీరు అందించి రైతాంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఎల్లెల్సీ ద్వారా నీరు అందించడం ద్వారా తాగునీటి, సాగునీటి అవసరాలు తీరుతాయని, వలసలను నివారించవచ్చునని తెలిపారు. కాబట్టి రెండో పంటకు తప్పనిసరిగా సాగునీరు ఇవ్వాలని అధికారులను కోరారు. తుంగభద్ర ప్రాజెక్టుకు గేట్లు నిర్మించుటకు కొరకు డిసెంబర్ ఆఖరికి నీరు ఆపేస్తామని అంటున్నారని, గేట్లు పెట్టడానికి మూడు నెలల సమయం కావాలంటున్నారని, అలాంటప్పుడు ఇప్పుడే మార్చి నెల ఆఖరి వరకు నీరు ఇచ్చి, కావాలంటే ఖరీఫ్ పంటకు ఆగస్టులో వదిలిన పరవాలేదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మార్చి ఆఖరి వరకు నీరు అందించి రెండో పంట వేసుకోవడానికి తీర్మానం చేశారు. ఈ విషయమై కలెక్టర్ ను, త్వరలో నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి మార్చి ఆఖరి వరకు నీరు విడుదల చేసేలా కృషి చేస్తామన్నారు.


తుంగభద్ర ప్రాజెక్టు కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డీసీ చైర్మన్ నరవ రమాకాంతరెడ్డి



మాట్లాడుతున్న కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి , ఎడిఎ మొహమ్మద్ ఖాద్రీ, ఎఓ శివశంకర్

## బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో
# రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాల పంపిణీ

**ఎమ్మిగనూరు, నవంబర్ 3 :**
బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో జాతీయ నూనెగింజల అభివృద్ధి పథకం కింద రైతులకు వేరుశనగ విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, రైతులకు పంపిణీ చేసిన వేరుశనగ రకం టిసిజిఎస్ 1694 (విశిష్ట) గురించి వివరించారు. ఈ రకం అధిక దిగుబడి, సమాన పరిమాణపు గింజలు, తక్కువ గింజతొలుచు నష్టం, మరియు టిక్కా వ్యాధి వంటి సమస్యలకు నిరోధకత కలిగి ఉందని తెలిపారు. విత్తన శుద్ధి, ఎరువుల వినియోగం, సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఎడిఎ మొహమ్మద్ ఖాద్రీ మాట్లాడుతూ రైతులు నూతన రకాల విత్తనాలను స్వీకరించి, శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఎఓ శివశంకర్ రైతులు సహకార సంఘాల ద్వారా విత్తనాల ఉత్పత్తి మరియు భద్రతా చర్యలపై దృష్టి పెట్టాలని తెలిపారు. నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ఎం. సుబ్బారెడ్డి మాట్లాడుతూ నాబార్డ్ ద్వారా రైతు సమూహాల బలోపేతానికి, సాగు విధానాల్లో సాంకేతికత వినియోగానికి ఎల్లప్పుడూ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 60 మంది రైతులు పాల్గొన్నారు. ఎంపిక చేసిన రైతులకు వేరుశనగ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డిడిఎం ఎం. సుబ్బారెడ్డి , వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.


రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవం

**కౌతాళం, నవంబర్ 3:**
కౌతాళం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి నేత ఎన్. రామకృష్ణ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు ఆయుషు ఆరోగ్యాలతో అన్నదాతలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు, యువ నాయకులు సతీష్ నాయుడు,మండల అధ్యక్షులు సురేష్ నాయుడు సీనియర్ నాయకులు రామలింగ అన్న,సౌద్రి బసవరాజు,కురువ వీరేష్,అయ్యప్ప,పట్టణ అధ్యక్షులు రాజానందు,గిరి,కకమ్ రామాంజినేయులు,కృష్ణ, గొట్టయ్య, నభి, వలీ, షేక్ నాగరాజు, గురు, భీమ, ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.


రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న రామకృష్ణారెడ్డి వెంకటపతి రాజు సురేష్ నాయుడు


ఆలయానికి ఊరేగింపుగా బయలుదేరిన టిడిపి నాయకులు.





లలితకళా సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి.నల్లారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం. రంగస్థలం కళాకారిణి రాధను సన్మానిస్తున్న దృశ్యం

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ ఉత్సవాలు
## ఆదోని కళాకారులకు ఘనసత్కారం..

**ఆదోని, నవంబర్ 3:**
రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆరు రోజులపాటు సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి ఈ కార్యక్రమాలు మాజీ రాజ్యసభ సభ్యులు టీవీ కళాక్షేత్రం గౌరవ చైర్మన్ డిజి వెంకటేష్, మంత్రి టీజీ భరత్, కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య అధ్యక్షతన జరుగుతున్న వారోత్సవాల్లో టీజీవి కళాక్షేత్రం కార్యవర్గ సభ్యులు యాగంటి సార్ రామస్వామి, బాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మహమ్మద్ మియా, శ్రీనివాసరెడ్డి, రాజారత్నం, దస్తగిరి, పాండురంగయ్య సమక్షంలో ఈ కార్యక్రమాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. మొదటి రోజు వివిధ రంగాల్లో సేవలందించిన కళాకారులు డబ్బులు సీతారాం, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, రాజారెడ్డి, గండూరి దత్తాత్రేయ శర్మ, రజనీబాయికి ఘన సత్కారం జరిగింది. రెండవ రోజు సీనియర్ రంగస్థలం కళాకారులు రంగారెడ్డి, మల్లారెడ్డి, రాధిక, సాయిబాబా, శారదాబాయి, నిర్మలకు ఘన సత్కారం జరిగింది. మూడవరోజు నృత్య రంగంలో సేవ చేసిన విజయలక్ష్మి, కరీముల్లా ,ఆంజనేయులు, రోహిత్‌కు సత్కారం జరిగింది. రంగస్థల కళాకారులు, చింతామణి భవాని సీన్లను చక్కగా నటించి మెప్పించిన డాక్టర్ జి.నల్లారెడ్డి, రాధలు ఘన సత్కారం జరిగింది. అదే విధంగా పాన్పు సీనులో శ్రీకృష్ణ పాత్రధారి వలి సాబు ,అర్జున పాత్రధారి ప్రభాకర్, దుర్యోధన పాత్రధారి తాయన్నకు ఘన సత్కారం జరిగింది. స్వామి చరిత్ర సిద్దయ్య ఘట్టానికి గయోపాఖ్యానం యుద్ధ సీన్ పాత్రలకు, తులాభారం పాత్రధారులకు ఘన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేష్ కళాకారులకు అండగా ఉన్నారన్నారు. టీజీ వెంకటేష్, భరత్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన నాటికలు అలరించాయి. లలిత కళా సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జనార్ రెడ్డి భవాని శంకరుడుగా తన పాత్రలో లీనమై ప్రేక్షకులను అలరించారు. చింతామణి పాత్రలో ఎమ్మిగనూరు రాధా ప్రేక్షకులనాకట్టుకున్నారు.
ఈ సందర్భంగా నల్లరెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో ఎంతో నైతిక విలువలు పెంపొందించేందుకు ఆనాడు హరికథలు, బుర్రకథలు, తోలుబొమ్మలాటలు ప్రదర్శించేవారన్నారు. తదనంతరము నాటకాల ద్వారా ప్రజల్లో నైతికలు పెంపొందించే ప్రయత్నం చేసేవారన్నారు. అన్నదమ్ముల ఐక్యత భార్యాభర్తల అనురాగము అక్కచెల్లెళ్ల ఆప్యాయత ఇలాంటివి నాటి నాటకాల ద్వారా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి మంచి సమాజ నిర్మాణానికి దోహదపడ్డాయన్నారు. నేడు సినిమాలు, సెల్ ఫోన్లో ప్రభావం వల్ల ఎవరికి వారే యమునా తీరే అన్న ధోరణిలో సమాజం కొనసాగుతోందని అన్నారు. ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహించాలని, కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రతి జాతర తిరణాల సందర్భంగా వేసే నాటకాలకు ఆర్థిక సాయం ప్రభుత్వం చేయాలని కోరారు.



ఆదోని కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం. నాటక ప్రదర్శన


సిఐ మంజునాథ్

# నీటి ప్రవాహాల వద్ద అప్రమత్తంగా ఉండండి
## సిఐ మంజునాథ్..

**కోసిగి, నవంబర్ 3 :**
కార్తీకమాసం సందర్భంగా ప్రజలు నీటి ప్రవాహల వద్దకు వెళ్ళేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోసిగి సిఐ మంజునాథ్ హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా తుంగభద్ర నదికి లేదా అందుబాటులో ఉన్నటువంటి వాగులు, వంకల వద్దకు పవిత్ర స్నానాలకు వెళ్ళినప్పుడు, వాటి యొక్క లోతు, నీటి యొక్క ఉధృతి గమనించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడమైనది. మీరు నిర్లక్ష్యంగా చేసే చిన్న పొరపాటు మీ యొక్క ప్రాణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. కావున నీటి ప్రవాహాల వద్ద నిర్లక్ష్యంగా ఉండవద్దని సూచించారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం

**కౌతాళం, నవంబర్ 3:**
మండల కేంద్రంలో కొత్తగా 2 వితంతు పెన్షన్లు మంజూరు కాగా టిడిపి నేతలు పంపిణీ చేశారు. చాకలి ఆదెమ్మ, చాకలి ఈరమ్మ భర్తలను కోల్పోయి జీవనాధారం పోగొట్టుకున్నారు. వీరికి 30 రోజులోనే పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్, ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి సోదరులు ఎన్.రామకృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు, యువ నాయకులు సతీష్ నాయుడు, సీనియర్ నాయకులు రామలింగ, కురువ వీరేష్, పట్టణ అధ్యక్షులు నీలి డా "రాజానందు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పేదల కుటుంబాలలో యజమాని చనిపోతే 30 రోజుల్లో పింఛన్లు అందిస్తున్నామన్నారు. బాధిత కుటుంబాలకు చంద్రబాబు పెద్ద కొడుకుగా నిలబడి కష్టసమయములో అండగా నిలుస్తున్నారని తెలియజేశారు.


వితంతు పెన్షన్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

# రేపు సాయిబాబా మందిరం 10వ వార్షికోత్సవం

**కోసిగి. అక్టోబర్3 :**
ఉరుకుంద రోడ్డులో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 10 వార్షికోత్సవం బుధవారంనిర్వహించనున్నట్లు నిర్వాహకులు సాయి ఋత్విక్ గట్టు రమేష్ తెలిపారు. అలాగే కార్తీకపౌర్ణమి సందర్భంగా షిరిడి సాయి బాబాకు ప్రత్యేక భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం బాబాకి కాగడ హారతి, సుప్రభాతం, అభిషేకములు, ఉచిత సామూహిక సాయి సత్య వ్రతాలు, విరాట్ సాయి స్తోత్రం, బాబా వారికి నిత్యా ప్రార్ధన పఠనం నిర్వహిస్తామని తెలిపారు. సాయిబాబాకి చందనోత్సవం, మద్యాహన్న హారతి, బాబా వారి ఊరేగింపు ఉంటుందన్నారు. మందిర సాయి ఋత్విక్ గట్టు రమేష్, సాయి సేవక్ పాండురంగ, ఆదోని వారిచే బాబావారి భజన పాటలు , వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గురుదేవుల వద్ద దీక్ష తీసుకున్న సాయి సేవక్ ల చే పూజ్య గురుదేవులు,అంబల శాంభ శివరావు రచించిన అమ్ముల షిరిడి సాయి తత్వ భోదమృతం, పుస్తకముల నుండి సత్సంగ ప్రసంగాలు ఉంటాయని తెలిపారు.సాయంత్రం సాయం సంధ్య హారతి, కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపాలు వెలుగించనున్నట్లు ఆయన తెలిపారు.


కోసిగిలో వెలిసిన శ్రీ షిరిడి సాయిబాబా



అభిషేకం చేస్తున్న భక్తులు

## స్వామివారికి ప్రత్యేక పూజలు

**బద్వేల్, నవంబర్ 3:**

బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి శాలలో కార్తీక సోమవారం రెండోవ రోజును పురస్కరించుకొని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజాము ప్రత్యేక పూజా కార్యక్రమాలను అభిషేకాలను నిర్వహించడం జరిగింది 160 మంది ఉభయదాతల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక జలాలతో అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. తెల్లవారుజాము నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమ అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకున్నారు.

# పవన్ కళ్యాణ్ దృష్టికి పంచాయతీల సమస్యలు

### పార్టీ స్పందన ఇన్‌చార్జ్ శివదత్‌తో జనసేన మండల నాయకుడు లక్ష్మయ్య భేటీ..

**బద్వేలు(పోరుమామిళ్ల) నవంబర్ 3**

పోరుమామిళ్ల మండల జనసేన పార్టీ నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య విజయవాడలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన పార్టీ స్పందన ఇన్‌చార్జ్ బొడపాటి శివదత్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల మండలంలోని పలు పంచాయతీల అభివృద్ధి అంశాలపై ఆయనతో విస్తృతంగా చర్చించారు. పోరుమామిళ్ల పట్టణంలోని పంచాయతీల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధి లైట్లు, చెత్త సేకరణ వంటి సమస్యలు తక్షణ పరిష్కారం కావాలని లక్ష్మయ్య కోరారు. అదేవిధంగా మండలంలోని గ్రామాలలో రోడ్లు పూర్తిగా చెదిరిపోయాయి. వర్షాలు పడితే ప్రజలు బయటకు రావడానికే ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీలు మూసుకుపోయి, చెత్త పేరుకుపోయి దోమల సమస్య తీవ్రంగా ఉంది. వీధి లైట్లు పనిచేయక రాత్రి వేళ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పంచాయతీలలో చెత్త సేకరణ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల గ్రామాలు అస్వచ్ఛంగా మారుతున్నాయి. ఈ సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం" అని అన్నారు. "జనసేన పార్టీ ప్రజల సమస్యలను అర్థం చేసుకునే పార్టీ. మండల స్థాయి నుండి గ్రామ స్థాయికి వెళ్లి ప్రజల మాట వింటోంది. పవన్ కళ్యాణ్ ఆశయాల ప్రకారం అభివృద్ధి, పారదర్శకత, ప్రజల సంక్షేమం కోసం మేము పని చేస్తున్నాం. పోరుమామిళ్ల మండలం కూడా ఈ మార్పు దిశగా సాగాలి" అని లక్ష్మయ్య స్పష్టం చేశారు.

జనసేన స్పందన ఇన్‌చార్జ్ బొడపాటి శివదత్ మాట్లాడుతూ "మీరు



జనసేన స్పందన ఇన్‌చార్జ్ శివదత్‌ను కలిసిన జనసేన మండల నాయకుడు లక్ష్మయ్య

వివరించిన అన్ని సమస్యలను గమనించాము. పోరుమామిళ్ల మండల పంచాయతీల సమస్యలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు నివేదిస్తాం. అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన దృష్టి సారించేలా చూస్తాం. పార్టీ తరఫున ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి కలగాలన్నదే మా లక్ష్యం" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మండలంలోని అభివృద్ధి ప్రణాళికలు, ప్రజా సౌకర్యాల మెరుగుదల, గ్రామస్థాయి కార్యకర్తల చురుకుదనం వంటి అంశాలపై చర్చ జరిగింది. చివరగా శీలంశెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ "జనసేన సైనికులుగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పోరుమామిళ్ల మండలం కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది" అని తెలిపారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామికి కార్తీకమాస ప్రత్యేక అభిషేకాలు

**అట్లూరు, నవంబర్ 3:**

అట్లూరు మండలం కుంభగిరి గ్రామం బద్వేల్- కడప ప్రధాన రహదారి కుంభగిరి ఆర్చి మెయిన్ రోడ్ లోవెలసిన శ్రీ లక్ష్మీనరసిం హస్వామికి కార్తీక మాసం శనివారం, సోమవారాలలో ప్రత్యేక పూజభిషేకాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూల మాలతో స్వామి అమ్మవారికి ప్రత్యేక అలం కరణ కార్యక్రమాన్ని చేశారు. అలంకరణలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామిని భక్తులు క న్నుల పండుగ దర్శించుకున్నారు. కార్యక్ర మం పట్ల ఆనందోత్సాహాలను వ్యక్తం చేశా రు, ప్రతి శనివారం, సోమవారాలలో నిర్వహించే ఈ పవిత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామినీ దర్శించుకోవడం వల్ల మెరుగైన జీవన వ్యవస్థ ఏర్పడుతుం దని హాజరైన ప్రజలు పేర్కొన్నారు. వీడియో కాల్ ద్వారా కువైట్ దేశం లో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి భక్తులు ఆలయ ధర్మకర్త కువైట్ జెసిబి సుబ్బారెడ్డి కార్యక్రమాన్ని తిలకించి ఆనందించారు. కార్తీక మాసంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం గండ, చీడ పీడ గ్రహ దోషాలు, పూర్వజన్మ పితృ శాపాలు, విముక్తి కలుగుతుందని, అలాగే కార్తీక మాసంలో దర్శించుకోవడం వలన ఎన్నో జన్మల పుణ్య ఫలాలు అన్ని ఫలించి అనుకున్న పనులు సకాలంలో నెరవేరుతాయి అని వేదపండితులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



పూజలందుకున్న స్వామి వారు

# మెలియాపుట్టిలో ఐటిడిఏ ఏర్పాటు

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు..

**పాతపట్నం, నవంబర్ 3:**

సీతంపేట ఐటీడీఏ నుండి ఇచ్చాపురం గిరిజన గ్రామాలకు అనుకూలంగా ఉండేలా మెలియా పుట్టి కేంద్రంగా ఐటిడిఏ ఏర్పాటుకు చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. పాతపట్నం నియోజవర్గం మెలియాపుట్టిమండలంలో సుమారు రూ .8 కోట్లతో నిధులతో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, రూ.2.15 కోట్లతో నిర్మించిన అభివృద్ధి పనులకు కేంద్ర, రాష్ట్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా సోమవారం ప్రారంభోత్సవం చేశారు. చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శాసన సభ్యులు మామిడి గోవింద రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ మంత్రి మాట్లాడుతూ మెలియా పుట్టి మండలంలో ఐటీడీఏ ఏర్పాటు దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన మూంతా తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటకు అంచనా వేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారని, ఏ ఒక్క రైతు నష్టపోకుండా పంట నష్టం వివరాలను నమోదును చేపడతారని అన్నారు. అవసరమైతే మరికొంత సమయం తీసుకొని పంట నష్ట సమగ్ర సర్వేను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అందర్నీ అప్రమత్తం చేసి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారన్నారు. పలాసలో ఎవరూ ఊహించని విధంగా జరిగిన దుర్ఘటన విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారని, జిల్లా అధికార యంత్రాంగం క్షతగాత్రులకు ఆసుపత్రికి తరలించడం, సకాలంలో వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని బాధితులకు పరామర్శించారన్నారు. మృతుల కుటుంబాలకు రూ.15 లక్షలు, చికిత్స పొందుతున్న బాధితులకు రూ.3 లక్షలు,



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ కింజరాపు అచ్చెన్నాయుడు

కేంద్రం నుండి రూ.2 లక్షలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న సమయంలో ప్రభుత్వపరంగా అండగా నిలవడం రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. పాతపట్నం నియోజవర్గానికి రూ.270 కోట్లతో ఏడాది లోగా గ్రామాలకు శుద్ధ జలాలు అందించే విధంగా ప్రయత్నాలు సాగిస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులు ఈ నెలలోనే రైతుల ఖాతాల్లో రూ. 7 వేల జమచేయనున్నామని వెల్లడించారు. జిల్లాలో పాతపట్నం నియోజకవర్గం వెనుకబాటును పారదోవల్లి విధంగా ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేయనున్నామని అన్నారు. ప్రతి మారుమూల గ్రామాలకు అవసరమైన చోట్ల రహదాల నిర్మాణాలను చేపట్టి అభివృద్ధి చేయనున్నామని అన్నారు.

**రూ.10.15 కోట్లతో అభివృద్ధి పనులు..**

మెలియాపుట్టి సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో అదనపు సిబ్బంది నివాస గృహాల నిర్మాణానికి రూ. 360.00 లక్షలు నిధులు వ్యయం, పెద్దమడి గ్రామంలో %+ఐౌూనూ%



(బాలికల) పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు 434.87 లక్షలు నిధులు వ్యయంతో శంకుస్థాపన చేశారు. చాపరా గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.192.21 లక్షలు వ్యయంతో నిర్మించిన కెజిబివి టైప్-%×ు% బాలికల హాస్టల్ భవనాన్ని ,రూ.23.10 లక్షలు నిధుల వ్యయంతో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని మంత్రులు ప్రారంభోత్సవం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా సహాయ కలెక్టర్ దొనక పృథ్వీ రాజ్, వంశధార ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రవీంద్ర కుమార్, పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ , టెక్కలి ఆర్డీఓ ఎం.కృష్ణ మూర్తి, మండల కో-ఆపరేటివ్ చైర్మన్ సలాన మోహనరావు, ఏఎంసీ చైర్మన్ బైరి సింగి దినకర్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులు పి రమాదేవి, డి.వి.ఆర్.ఎం.రాజ,ఆర్డబ్ల్యూఎస్ డిఈ ఆశా లత, తాసిల్దార్ బడే పాపారావు, ఎంపీడీవో పి. నరసింహ అప్పుడు, విద్యుత్ శాఖ అధికారులు ప్రసాదరావు, ప్రిన్సిపాల్ అనూ, తదితరులు, పాల్గొన్నారు...



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కేంద్ర, రాష్ట్ర మంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు

## కాశీబుగ్గ ఘటన కలచివేసింది

### మండల నాయకులు శ్రీనివాసులు రెడ్డి..

**అట్లూరు, నవంబర్ 3:**

కాశీబుగ్గ ఘటన కలచివేసిందని ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్, అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి దర్శన సమయంలో భక్తుల రద్దీ ఘటనలో భక్తులు



మరణించడం బాధాకర మన్నారు. మృతుల కుటుంబా లకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతి చెందిన భక్తుల ఆత్మకు శాంతి కల గాలని భగవంతుని ప్రార్థించినట్లు అరవ శ్రీనివాసులు రెడ్డితెలిపారు.



బోల్తా పడ్డ వాహనాన్ని ప్రజలు పైకి తీస్తున్న దృశ్యం

## బోల్తా పడ్డ వాహనం

### గాయపడిన వారిని తరలించిన కోట్ల..

**ఆదోని, నవంబర్ 3:**

బెంగళూరు నుండి కర్నూలు వైపు వస్తున్న వాహనం కర్నూల్ జి.ఆర్.సి ఫంక్షన్ హాల్ వద్ద ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ఘటనను గమనించిన డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి వెంటనే స్పందించి, తన వాహనాన్ని ఆపి అంబులెన్స్‌కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. అనంతరం సంబంధిత వైద్యులతో మాట్లాడి గాయపడిన వారికి తక్షణ వైద్యసహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారికి అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు వెంటనే అందించాలని కూడా ఆయన అధికారులు మరియు వైద్య సిబ్బందిని ఆదేశించారు.



బోల్తాపడ్డ వాహనంలోని ప్రయాణికులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి

## రేపు అండమాన్‌లో అల్పపీడనం

**అమరావతి, నవంబర్ 3:**

పలు జిల్లాల్లో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కాగా, 4వ తేదీన బంగాళాఖాతం లో మరో అల్ప పీడనం ఏర్పడనుందనే అంచనాలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అండమాన్ ప్రాంతం లో ఈ అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు వర్షాలు తప్పవని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది.

# జల వనరులను కాపాడండి

### ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బి. నారాయణమూర్తి

**పాతపట్నం, నవంబర్ 3:**

మానవ మనుగడకు అత్యంత అవసరమైన జీవరాశులకు దాహాన్ని తీరుస్తున్న చెరువులను జల వనరులను ఆక్రమణదారుల కబంధహస్తాల నుండి విడిపించాలని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యాలయంలో ఎన్ ప్రసాద్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హెచ్ వి రమణ మూర్తిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాయకుడు సమాజ సేవకుడు కోరారు . పాతపట్నం జీవనోపాధికి అనువుగా ఉన్నందున దూర ప్రాంతాల నుండి వచ్చి గృహాలు నిర్మించుకొని నివాసము ఉండాలనే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం వలన కొంతమంది ఆక్రమణదారులు ఈ ప్రాంత అభివృద్ధి నిరోధక శక్తులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని సంబంధిత అధికారుల సహాయ సహకారాలతో పాతపట్నం దానికి కి ఆనుకొని ఉన్న రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆస్తులు అడవులు ప్రజా రహదారులతో పాటు చెరువులు జలాశయాలను జల వనరులను కూడా ఆక్రమించుకొని అనుకుంటున్నారు రిజిస్ట్రేషన్ అధికారులు సర్వే నెంబర్లు మార్చి రిజిస్ట్రేషన్లు చేస్తూన్నారు పంచాయితీ అధికారులు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఆ ప్రాంతాలలో అభివృద్ధిని నీటి వనరులను ప్రకృతిని పర్యావరణాన్ని కూడా విధ్వంసం కలిగించే విధముగా భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్నారు ఆ ప్రదేశాలలో నిర్మాణాలు కూడా జరుగుచున్నవి ఈ ప్రభుత్వ ఆస్తులను ఈ నీటి వండులను ఆక్రమించుకొని నీటి వనరులను ప్రకృతిని పర్యావరణాన్ని విధ్వంసం కలిగించే విధంగా నిర్మాణాలు జరుగుతుంది ఈ ప్రాంతా అభివృద్ధి ఆగిపోయి నీటి వనరులు అన్యాక్రాంతం అవుతున్నందున భూగర్భ జలాలు ఎండిపోయి ఈ ప్రాంతమంతా ఎడారిగా మారి వ్యవసాయానికి సాగునీరు లేక అన్నదాతలు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపించి ఈ విధ్వంసానికి కారకులైన ప్రతి ఒక్కరి పైన చర్యలు తీసుకొని ఈ ప్రభుత్వ ఆస్తులను నీటి వనరులను ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడాలని స్థానిక అధికారుల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ అత్యున్నత అధికారుల వరకు కూడా అనేకసార్లు ఫిర్యాదుల ద్వారా కోరడం జరిగిందని అన్నారు అందుకు వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన అధికారులు ఆ ఆస్తులను కాపాడే విధంగా కాకుండా ఆక్రమణదారులకు సహకరిస్తూ ఉండే విధంగా తప్పుడు నివేదికలు తయారు చేసి పై అధికారులకు పంపిస్తూ వారికి సహకరిస్తున్నందున ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి దర్యాప్తు ఇటువంటి విధ్వంశం పై చర్యలు తీసుకోవాలని న్యాయ స్థానాలు కూడాస్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికి చర్యలు తీసుకోవలసిన అధికారులు ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఇది దేనికి సంకేతం అని ప్రశ్నించారు? ఈ వనరుల ఆక్రమణ దారులకు మీరు ఇది వరకే నోటీసులు జారీ చేసినప్పటికి ఎటువంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు భూముల రీ సర్వే లో భాగంగా జరిగిన కొన్ని పొరపాట్లు వలన ఈ వనరులను కొంతమంది ఈ ప్రాంత అభివృద్ధి నిరోధక శక్తులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ మార్గాలద్వారా హక్కులు పొందే అవకాశం ఉన్నందున ఈ ప్రాంతం తో పాటు ఈ మండలము లో అనేక ప్రాంతాలలో వున్న ఈ చెరువులను జలాశయాలను నీటి వనరులనుల ఆక్రమణ ల పై నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిపి హద్దులు నిర్ణయించి అక్రమ నిర్మాణాలను తొలగించి ఆ నీటి వనరుల పూర్వ వైభవము గుర్తుకు వచ్చే విధంగా పూర్తిస్థాయి మరమ్మత్తులు చేపట్ట ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడి ఈ విధ్వంసానికి కారకులైన ప్రతి ఒక్కరి పైన చట్టరీత్యా చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది అని అందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకోవడం జరుగుతుందిని హామీ ఇచ్చారని నారాయణమూర్తి అన్నారు..



తహసీల్దార్‌కి వినతి పత్రం అందిస్తున్న నారాయణ మూర్తి.

## చట్టం నుంచి తప్పించుకోలేరు

### డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేల్, నవంబర్ 3:**



చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని, నకిలీ మద్యం తయారీ చేసి విక్రయించడం ద్వారా ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించి, దానిని రాజకీయంగా వాడుకోవడానికి ప్రయత్నించిన నకిలీ జోగి రమేష్ రోగం కుదురుకుంటుందని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో నకిలీ మద్యం తయారు చేయించి, దానిని విచ్చలవిడిగా విక్రయాలు చేయడం ద్వారా కోట్లాది రూపాయలను సొమ్ము చేసుకొని వేలాది మంది పేద ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం అయిన నకిలీ జోగి రమేష్ నిన్నటి దినం ఆదివారం రోజు అరెస్టు కావడం పట్ల నకిలీ మద్యం కారణంగా మరణించిన వారి కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నకిలీ మద్యం కేసులో అడ్డంగా దొరికి, నకిలీ ప్రమాణాలు చేసేస్తే తప్పించుకోలేరని, జోగి అరెస్టు నీరూపించిందన్నారు. వేరే వాళ్ళ పేరు మీద రూమ్ అద్దెకు తీసుకొని లిక్కర్ తయారీకి కావలసిన యంత్రాలు సమకూర్చుకొని లిక్కర్ తయారీ చెయ్యండి. మంచి సమయం చూసి మీరు ఎవరూ లేనప్పుడు దానిని ప్రభు త్వం మీద రుద్దుదామని జోగి రమేష్ నాతో అన్నారని జనార్ధన్ రావు పేర్కొనడం వైసిపి కుట్ర ను తేటతెల్లం చేస్తోందని తెలిపారు. చిన్నప్పటినుండి పరిచయం ఉన్న జోగి రమేష్ నన్ను నమ్మించి మోసం చెయ్యడం తో బయటకు వచ్చి నిజం చెబుతున్నా అని సంచలన విష యాలు బయటపెట్టిన నకిలీ మద్యం కేసులో ఏ1 గా ఉన్న జనార్ధన్ రావు చర్యలతో ఉలిక్కి పడిన వైసిపి నాయకులు షరా మామూలుగా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ క్రియాశీల నాయకులు ఆరవ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలను కాపాడుకోవడం అందరి సామాజిక బాధ్యత

### గవిగట్టు గ్రామ సర్పంచ్ నాగరాజు

**పెద్దకడబూరు, నవంబర్ 3 :**

ఏపీలో మెడికల్ కళాశాలలను కాపాడుకోవడం అందరి సామాజిక బాధ్యతగా గుర్తించుకోవాలని గవిగట్టు గ్రామ సర్పంచ్ నాగరాజు స్పష్టం చేశారు. సోమవారం పెద్దకడబూరు మండల పరిధిలోని గవిగట్టు గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండల సభ్యులు పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను నిరసిస్తూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో అప్పటి



గవిగట్టులో పీపీపీ విధానాన్ని నిరసిస్తూ కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తెచ్చి 7 మెడికల్ కళాశాలలను పూర్తి చేశారని, మిగిలిన 10 కళాశాలల నిర్మాణం వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడానికి పీపీపీ విధానాన్ని తెచ్చిందన్నారు. మెడికల్ కళాశాలలను ఎక్కడ పూర్తి చేస్తే వైఎస్ జగన్ కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనని సీఎం చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూరల్ సిఐ చిరంజీవిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య

**ఎమ్మిగనూరు, నవంబర్ 3 :**

రూరల్ సిఐ చిరంజీవిని ఎమ్మార్పీఎస్, టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు పందికోన ఈరన్న, మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జి ముగతి ప్రతాప్ , ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవిని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



రూరల్ సిఐ చిరంజీవిని సన్మానిస్తున్న దృశ్యం



రూరల్ సిఐ చిరంజీవిని సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్, టిడిపి నేతలు

# విపిఆర్ నేత్ర మొబైల్ వాహనం ప్రారంభం

## ప్రజాసేవకే విపిఆర్ ఫౌండేషన్ ఏర్పాటు.. ఎంపీ వేమిరెడ్డి
## ప్రజల కష్టాలు తీర్చేందుకే సేవా మార్గాలు.. ట్రస్ట్ చైర్మన్ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ..
## ప్రజాసేవ చేసేందుకే ట్రస్టులు ఏర్పాటు.. ప్రజల సమస్యలు తీర్చేందుకే రాజకీయాల్లోకి .. శాసనసభ్యులు కాకర్ల సురేష్..

**ఉదయగిరి(వరికుంటపాడు), నవంబర్ 3:**
విపిఆర్ నేత్ర మొబైల్ వాహనాన్ని వరికుంటపాడు మండలం రామాపురంలో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు.నియోజకవర్గ నాయకులు సమక్షంలో వేలాదిమంది జన సమూహ నడుమ విపిఆర్ ఫౌండేషన్ అధినేతలు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అంతకుముందు స్థానిక నాయకులు అతిధులైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు క్రేన్ సహాయంతో గజమాలతో సత్కరించారు. పుష్పగుచ్చం అందజేసే శుభాకాంక్షలు తెలియజేశారు. కంటి పరీక్షలకు వచ్చిన వారికి డాక్టర్ పరీక్షలు చేస్తుండగా దగ్గరుండి పరిశీలించారు.
అనంతరం మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో విపిఆర్ ఫౌండేషన్ అధినేత నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఏ కార్యక్రమం మొదలుపెట్టినా ఉదయగిరి నుండే ప్రారంభిస్తానని అందులో భాగంగా విపిఆర్ నేత్ర మొబైల్ వాహనాన్ని రామాపురం నుండి ప్రారంబిస్తున్నానన్నారు. ఈ వాహనం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు విడతల వారీగా వస్తుందన్నారు. ప్రతి మనిషికి జీవితంలో కంటి చూపు చాలా ముఖ్యమని, గతంలో ఆలయ ప్రారంభోత్సవానికి వచ్చిన నన్ను ఒక పెద్దాయన కంటి చూపు లేదని అడిగారన్నారు. అప్పుడు నా మదిలో విలువైన కంటిచూపు ప్రజలకు అందించాలని నిర్ణయించుకుని, అందుకు అనుగుణంగా డాక్టర్ కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు ఈ వాహనాన్ని తయారు చేయించామని తెలిపారు. జర్మనీ టెక్నాలజీతో వైద్య పరికరాలు ఏర్పాటు చేశామన్నారు. 2016లో విపిఆర్ ఫౌండేషన్ స్థాపించామని, మొదటిగా వింజమూరు మండలం జనార్ధనపురం నుండి అమృతధార కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. నియోజకవర్గంలో 36 వాటర్ ప్లాంట్లు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా స్థాపించడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా 200 పైన విపిఆర్ అమృత ద్వారా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. నెల్లూరు జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో ట్రై సైకిళ్లను వికలాంగుల కోసం పంపిణీ చేయడం జరిగిందన్నారు. దానిద్వారా వికలాంగులు చిన్న చిన్న పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతూ జీవిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో 156 ట్రైసైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అవసరమైన వారికి అందించడం కూడా జరుగుతుందని తెలిపారు. నా జీవితం సేవకే అంకితం అని, విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ప్రతి పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతోనే నియోజకవర్గంలో అన్ని పనులు చేయగలుగుతున్నామన్నారు., ఇలాంటి సేవకుడు మీకు ఎమ్మెల్యే కావడం మీ అదృష్టమని తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి వెలుగొండ జలాలను ఉదయగిరికి తీసుకువస్తామన్నారు. సోమశిల హైలెవెల్ కెనాల్ త్వరగా పూర్తయ్యేందుకు కృషిచేస్తామన్నారు. మెట్ట ప్రాంతాన్ని డెల్టా ప్రాంతంగా మారుస్తామని హామీ ఇచ్చారు.
విపిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ పథకాన్ని మొదట కోవూరు నుండి ప్రారంభించాలనుకున్నప్పటికీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరిక మేరకు రామాపురం నుండి ప్రారంభిస్తున్నామన్నారు. మెట్ట ప్రాంత ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రజాసేవ చేయాలని వేమి రెడ్డి తపన పడతారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా నేను నడుచుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా విపిఆర్ విద్య, వైద్యం, అమృత ధార, ట్రై సైకిల్, నేత్ర ఇంకా అనేక పథకాలను రూపుదిద్దడం జరిగిందని, ప్రతి పథకాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని తెలిపారు. పిపిఆర్ నేత్ర మొబైల్ వాహనం ప్రతి గ్రామానికి వస్తుందని, గ్రామ నాయకులు,అధికారులు , అనధికారులు, దగ్గరుండి కంటి చూపు లేని వారికి, చూపు మందగించిన వారికి, చూపు వచ్చేలాగా చేసి విపిఆర్ ఫౌండేషన్ నేత్రాలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కంటి పరీక్షలు చేయడంతో పాటు, అవసరమైన వారికి విలువ కలిగిన అద్దాలను కూడా అందించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మభూమి పై ప్రేమతో అమెరికా నుండి ఉదయగిరి కి వచ్చి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి అనేక సేవ కార్యక్రమాలను నిర్వహించి ప్రజల మన్ననలు పొంది ఎమ్మెల్యే అయ్యారన్నారు. ఆయన సేవ దాతృత్వం మరువరానిదని తెలిపారు.
ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వి పి ఆర్ నేత్ర పథకాన్ని ఉదయగిరి నుంచి ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.



విపిఆర్ నేత్ర మొబైల్ వాహనం

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులకు ఉదయగిరి అంటే అమితమైన ప్రేమ అని, ఆయన సేవా దాతృత్వం మరువరానిది అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 36 వాటర్ ప్లాంట్లు అందించడంతోపాటు 156 ట్రైసైకిళ్లను వికలాంగులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఎంపీ హోదాలో ఉన్న వేమిరెడ్డి ఇప్పటికే అనేక పర్యాయాలు ఉదయగిరిలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతోపాటు సొంత నిధులతో ఏర్పాటు చేసిన అమృత ధార మరియు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారన్నారు. గతంలో ఉన్న ఎంపీలు నియోజకవర్గానికి ఎన్నిసార్లు వచ్చారో ప్రజలకే తెలుసునన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలకు అందించడం తోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అభివృద్ధి పథకాలను అందించాలని తోడునీడుగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతిపక్ష నాయకులకు పని లేకుండా ఉండడంతో పసలేని విమర్శలు చేయడం, పని కట్టుకొని అసత్య ప్రచారాలు చేయడం పరిపాటిగా మారిందని, ప్రజాక్షేత్రంలో ప్రజలు బుద్ధి చెప్పిన వీరి బుద్ధి మారలేదని, దేవుడు వారికి బుద్ధిని ప్రసాదించాలని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు కన్నెత్తి కూడా చూడని నాయకులు, అధికారం లేనప్పుడు వచ్చి అర్థం, పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆయన కుమారుడు అభినయ రెడ్డి బెంగళూరులో కూర్చుని నేను కనిపించలేదని మాట్లాడుతున్నారని, నాకు బెంగళూరులో పనిలేదని, నియోజకవర్గంలో ఉంటానని, వారు ఉదయగిరికి వస్తే నేను కనబడతానని తెలిపారు. ఎంపీ వేమిరెడ్డితో కలిసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు.అంతకుముందు వక్తలు మాట్లాడుతూ,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కనిపించే దేవుళ్ళని ,కష్టమొస్తే దేవుడికి చెప్పుకుంటామని, దేవుడు కష్టం తీరుస్తాడో లేదో తెలియదు గాని వీరు మాత్రం కష్టాలను తీరుస్తున్నారని తెలిపారు.ఎంపీగా వేమిరెడ్డి ఎమ్మెల్యే కాకర్ల ను గెలిపించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో కూడా వారికి అండగా ఉండి ఉదయగిరి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్, జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, కేతం రెడ్డి వినోద్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు మన్నేటి వెంకటరెడ్డి, ఎల్సీ రమణారెడ్డి, రామాపురం సర్పంచ్ ఆరి కొండ పెంచలమ్మ, వింజమూరు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సంధి రెడ్డి లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంచార్జి పోక మహేష్, కోకొల్లు వెంకటరత్నం, వేమూరి మధు, సంధి రెడ్డి నాగేశ్వరరావు, యువ నాయకులు మారినేని రామకృష్ణ, సీనియర్ నాయకులు సంధి రెడ్డి అశోక్ చౌదరి,మల్లంపాటి కొండలరావు, జిఎంకే రాయుడు, టెలికాం అడ్వైజరి డైరెక్టర్ తాటికొండ అనూష, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఆవుల అరుణమ్మ, సొసైటీ ప్రెసిడెంట్ గుర్రం గోపి, జడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర, 8 మండలాల మండల కన్వీనర్లు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, బిజెపి మండల అధ్యక్షులు, జనసైనికులు, ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు.



విపిఆర్ నేత్ర మొబైల్ వాహనాన్ని ప్రారంభిస్తున్న విపిఆర్ ఫౌండేషన్ అధినేతలు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్. రోగులను పరీక్షిస్తున్న సిబ్బంది




కార్యక్రమంలో మాట్లాడుతున్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్. విపిఆర్ ఫౌండేషన్ అధినేతలు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు


అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు
### లోతుగడ్డ తులసి వరప్రసాద్..

**పాతపట్నం, నవంబర్ 3:**
పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలంలో పలు శంకుస్థాపన కార్యక్రమాల్లో కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు , మంత్రివర్యులు కింజరాపు అచ్చంనాయుడు స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావుతోపాటు తెలుగుదేశ పార్టీ సీనియర్ నాయకులు లోతుగడ్డ తులసి వరప్రసాద్ రావు తెలుగుదేశ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


గంగా హారతి ఇస్తున్న అర్చకులు

## మహేంద్ర నదీ తీరంలో గంగా హారతి

**పాతపట్నం, నవంబర్ 3:**
పాతపట్నం మండల కేంద్రంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా భక్తి పరవశంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుల నేతృత్వంలో జరిగిన పూజల అనంతరం, రాత్రిపూట మహేంద్ర నదీ తీరంలో గంగా హారతి ఘనంగా నిర్వహించారు. వందలాది భక్తులు "హర హర శంభో మహాదేవ" నినాదాలతో నదీ తీరాన్ని మారుమ్రోగించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ దీపాల కాంతులతో నదీ తీరమంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. కార్తీక మాసం పవిత్రతను అనుభవించేందుకు దూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆలయ పరిసరాలు, నదీ తీరాలు భక్తి ప్రేరణతో నిండిపోయి, గంగా హారతి దృశ్యాలు దర్శనార్థుల మనసులను తాకాయి. కార్యక్రమం విజయవంతంగా ముగిసేలా దేవస్థాన అధికారులు, భక్తులు, వేదపండితులు సమన్వయంతో నిర్వహించారు.


విద్యుత్ వైర్లు. వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## వీధుల్లో హైఓల్టేజ్ విద్యుత్ వైర్‌లైన్ తొలగించండి

**పాతపట్నం, నవంబర్ 3:**
కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 2 పంచాయతీ లో ఎటువంటి పంచాయతీ తీర్మానం లేకుండా పంచాయతీ కార్యదర్శి కి, సభ్యులకు తెలపకుండా గ్రామంలో హై ఓల్టేజ్ విద్యుత్ సరఫరా కోసం లైన్ వేసారు. దీంతో అక్కడి ప్రజలు లైన్ మ్యాన్ అడగగా ఊరు మొత్తం వేస్తామని చెప్పి మభ్యపెట్టారు. తర్వాత ఒక ప్రయివేటు ఇండస్ట్రీ కోరకు ఈ లైన్ తీశారని అసలు విషయం తెలుసుకుని స్థానిక టీడీపీ నాయకుల దృష్టికి తీసుకొని వెళ్ళారు. వెంటనే ఎలక్ట్రికల్ ఏ.ఈ తో మాట్లాడడం కాకుండా శ్రీకాకుళం లోని జిల్లా పరిషత్ లో గ్రీవెన్స్ లో కలెక్టర్ కి పిర్యాదు చేశారు.అలాగే పంచాయతీ కార్యదర్శికి,ఎలక్ట్రికల్ ఏ.ఈ కి కూడా పిర్యాదు చేశారు. కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులు మాట్లాడి సమస్య పరిష్కారమయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెదకోట ఆదినారాయణ, ఇసై ప్రశాంత్ కుమార్, గవర సుమన్ లతో పాటు మొదలగు గ్రామస్థులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుఅందజేత
### ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..

**ఉదయగిరి(వింజమూరు) నవంబర్ 3:**
తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలోసీతారామపురం మండలం దేవమ్మచెరువు గ్రామ మాజీ సర్పంచ్ భూమయ్యగారి శ్రీనివాసులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.2,76,817 చెక్కును ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో తాము ఎల్లప్పుడూ తోడుంటామన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి వంటి పథకాలు నిజంగా అవసరమున్న వారికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం మండల కూటమి నాయకులు వెంకటేశ్వర్లు, చెన్నకిష్టయ్య , నేలటూరి జాషువా తదితర మండల నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.


సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత
### ఎమ్మెల్యే కాకర్ల సురేష్.. ఎంపీ వేమిరెడ్డి దంపతులు..

**ఉదయగిరి(వరికుంటపాడు), నవంబర్ 3 :**
వరికుంటపాడు మండలం రామాపురం గ్రామానికి చెందిన దేవరపు మల్లికార్జునకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుమారు రూ. 6,67,000 ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ మొత్తాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా మల్లికార్జున కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఇప్పటి వరకు 5 నుండి 6 కోట్ల రూపాయల వరకు ముఖ్యమంత్రి సహాయనిధి (%జవీ=ఖీ%) ద్వారా నిధులు కేటాయించి, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ నిధుల ద్వారా అనేక మంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు తిరిగి జీవనోపాధి సాధించే అవకాశం పొందుతున్నారని అన్నారు. ఇలా అవసరమైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం చేయూత అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దయనీయ పరిస్థితుల్లో ఉన్న ప్రజలకు ఇది నిజమైన ఆపన్న హస్తమని ఆయన అభివర్ణించారు. ఇలాంటి ప్రజా నాయకుడైన చంద్రబాబు నాయుడు కు మనమందరం ఎల్లప్పుడూ కృతజ్ఞతలు తెలుపుకోవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చైర్మన్ మొన్నటి వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబా యాదవ్ తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న వేమిరెడ్డి దంపతులు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్

## వృత్తి విద్యలో నైపుణ్య పోటీలు

**రామకుప్పం, నవంబర్ 3:**
మండలంలోని విజలాపురం జడ్పీ హైస్కూల్లో వృత్తి విద్యలో నైపుణ్య పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలోనే ఉపాధి వృత్తులను అలవర్చుకోవాలని మూడు రకాల నైపుణ్య పోటీలు నిర్వహించారు. మొదటి, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. రిటైల్ ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్ విభాగంలో తమ యొక్క నైపుణ్యాలను ప్రదర్శించారు. విద్యార్థులకు పోటీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, పాఠశాల చైర్మన్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న

## వైభవంగా సితార ఎంటర్టైన్‌మెంట్ ద్వితీయ వార్షికోత్సవ సంబరాలు

### ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు , సాంస్కృతి కార్యక్రమాలు
### ప్రతిభ చూపిన కళాకారులకు సితార రత్న పురస్కార్ అవార్డులు..
### అతిథులకు ఘన సన్మానం ..

**నెల్లూరు/తిరుపతి, నవంబర్ 3:**
సితార ఎంటర్టైన్మెంట్, అసోసియేషన్ పబ్లిక్ హ్యూమన్ రైట్స్ కన్వెన్షన్ (ఏపీ హెచ్ఆర్సీ) సంయుక్త ఆధ్వర్యంలో వైభవంగా సితార ఎంటర్టైన్మెంట్ ద్వితీయ వార్షికోత్సవ సంబరాలు జరిగాయి. నెల్లూరు టౌన్ హాల్లో ఆదివారం సితార ఎంటర్టైన్మెంట్ అధినేత కారసాల కుమార్, అసోసియేషన్ పబ్లిక్ హ్యూమన్ రైట్స్ కన్వెన్షన్ ఫౌండర్ అండ్ చైర్మన్ నడిమింటి చంద్రకళా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షికోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరి మెడికల్ ఫ్యాన్సీ అనిష్, చక్ర సిమెంట్ డిస్ట్రిబ్యూటర్ ఆంజనేయ రెడ్డి, తెలుగు భాష కల్చరల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు ధనాసి ఉషారాణి, ఎస్వీఆర్ విద్యాసంస్థల అధినేత శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు సితార ఎంటర్టైన్మెంట్, ఏ పి హెచ్ ఆర్ సి సంస్థల ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు జరిగిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి





అథితులను సన్మానిస్తున్న నిర్వాహకులు

అనంతరం దాదాపు 50 మంది కళాకారులను సితార రత్న పురస్కారాల అవార్డులతో పాటు శాలువా పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను చేస్తున్న కుమార్ ను, నడిమింటి చంద్రకళారెడ్డిని కళాకారులు, అభిమానులు అభినందించి ఆశీర్వదించారు. మరెన్నో సేవా కార్యక్రమాలను చేయాలని ఆ సేవా కార్యక్రమాల విజయానికి తాము ముందు ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, అభిమానులు, సితార ఎంటర్టైన్మెంట్ అసోసియేషన్ సభ్యులు, అసోసియేషన్ పబ్లిక్ హ్యూమన్ రైట్స్ కన్వెన్షన్ అసోసియేషన్ నేతలు, సభ్యులు పెద్ద సంఖ్యల పాల్గొన్నారు.

# బెళుగుప్ప హైస్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ

## టీడీపీ నాయకులు మల్లికార్జున.. పెద్ద తిప్పయ్య..

**బెళుగుప్ప, నవంబర్ 3:**
ఎవరైనా సాయం అడిగితే లేదనకుండా సాయం అందించే వారు, స్థానికంగా ఏదైనా అభివృద్ధి జరగాలంటే వీరితోనే సాధ్యం అనిపించే వారు టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య. బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వివిధ క్రీడాకారులకు క్రీడా దుస్తులు లేకపోవడంతో చాలా ఇబ్బంది పడేవారు. ఈ విషయంపై గతంలో పాఠశాల కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున పెద్ద తిప్పయ్య లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, పిడి గోపాల్ రెడ్డి లు విద్యార్థులకు క్రీడా దుస్తుల అందించాలని సాయం కోరారు. దీంతో వారు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేరు మీద 7500 విలువగల 25 జతల క్రీడా దుస్తులను వితరణ చేశారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్దప్పయ్య, ఎంఈఓ 2 హరికృష్ణ, హెచ్ఎం వెంకట ప్రసాద్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రుద్రయ్య, పిడి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందంతో కలిసి క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ హైస్కూల్లో అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. పిడి గోపాల్ రెడ్డి విద్యార్థులకు క్రీడా దుస్తులు అవసరమని మా దృష్టికి తీసుకొని రాగా, మంత్రి పయ్యావుల కేశవ్,సోదరులు, జిల్లా నాయకులు పయ్యావుల శ్రీనివాసుల అభిమానులుగా క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందించడం జరిగిందన్నారు. బెళుగుప్ప విద్యార్థులు ఏ క్రీడలలోనైనా, వారు రాణిస్తే అటువంటి క్రీడాకారులకు ఎంతవరకైనా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అలాగే మండలంలో కూడా ఏ పాఠశాలలోనైనా క్రీడాకారులకు అవసరమైన క్రీడా దుస్తులు అవసరమనుకుంటే ఆయా గ్రామాల స్థానిక నాయకులతో మాట్లాడి సహకారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఎంఈఓ 2 హరికృష్ణ,హెచ్ఎం వెంకటప్రసాద్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రుద్రయ్య, పిడి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం క్రీడాకారులు పాల్గొన్నారు.


విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించిన టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున,ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య



బెళుగుప్ప హైస్కూల్లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంఈఓ -2 హరికృష్ణ, హెచ్ఎం వెంకటప్రసాద్,ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రుద్రయ్య, క్రీడా దుస్తులపై మంత్రి పయ్యావుల కేశవ్

# మున్సిపాలిటీ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా

**గుత్తి, నవంబర్ 3:**
మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులు నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం గుత్తి మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ముఖ్యంగా నీటి సమస్య గత తొమ్మిది సంవత్సరాలుగా ఉన్నటువంటి సమస్య గత టిడిపి హయాంలో 170 కోట్లు నీటికి కేటాయించచారని సగంలోనే ఇది ఆగిపోయిందన్నారు. ఇప్పుడు 25 కోట్లు విడుదలై ఆరు నెలలు కావస్తున్న దీనిపైనటువంటి కార్యాచరణ లేదు కమిషనర్ గారిని అడిగితే ఎస్టిమేషన్ అయిపోయిందన్నారు. ఇది కూడా త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా మురికి కాలువలు లైట్లు వాటిలలో రోడ్లు కుక్కల బెడద కోతులు పెడతా ట్రాఫిక్‌లో ఆవుల బెడద ఎక్కువగా ఉందన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా రోడ్ల నిర్మాణాలు గానీ కొత్త కాలువలు గానీ, సైడ్ వాళ్లు గాని ఎక్కడ నిర్మించని పాపన పోలేదన్నారు. గుత్తి కోట పై నుండి వచ్చే నీరు చర్చి కురవగిరి ఎస్సీ కాలనీ మీదుగా అది కాలువ కాదు పెద్ద వంక దీనికి సైడ్ వాల్ గాని నడిచే దానికి దావగానే లేవు ఇది గత 100 సంవత్సరాల నుండి ఉండే సమస్య ఈ సమస్యలు కూడా తీర్చాలని కమిషనర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాందాసు పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ ,నియోజకవర్గ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శిలు నరసింహయ్య, వెంకట్ రాముడు, మధుసూదన్ రావు , నజీర్ ఆటో వర్కర్స్ నాయకులు సూరి, రజాక్ ,మహమ్మద్ వలి, మహిళా సంఘం నాయకురాలు మహమ్మదా నూర్జాన్, సీనియర్ నాయకులు ఆర్ఎస్ బాష, డానియల్ , రామకృష్ణ, షఫీ, గోపాల్ బుక్ స్టాల్ మల్లి పాల్గొన్నారు.


మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

# పోటాపోటీగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్, ఖోఖో పోటీలు

**బెళుగుప్ప,నవంబర్ 3:**
బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం స్కూల్ గేమ్స్ మండల స్థాయి వాలీబాల్ కోకో పోటీలు పోటా పోటీగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 2 హరికృష్ణ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున లు పాల్గొన్నారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి అండర్ -14 వాలీబాల్ బాల, బాలికలు మరియు అండర్-14, 17 ఖో ఖో బాల,బాలికల పోటీల ఎంపికలు జరిగాయి.సోమవారం జరిగిన పోటీలలో మండలం లోని 6 పాఠశాలలు పాల్గొన్నాయి. అండర్ -14 వాలీబాల్ బాలుర విభాగంలో నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి స్థానం, బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెండో స్థానం,అండర్ -14 వాలీబాల్ బాలికల విభాగంలో నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదట స్థానం,కేజీబీవీ బెళుగుప్ప రెండవ స్థానం అండర్ -14 ఖోఖో బాలుర విభాగంలో నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం అంకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం, అండర్-14 ఖో ఖో బాలికల విభాగంలో నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, అంకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ద్వితీయ స్థానం అండర్ 17 ఖోఖో బాలుర విభాగంలో నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి స్థానం సాధించాయి.ఈ మండల స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వాలీబాల్ అండర్ -14మరియు ఖోఖో అండర్ -14,17 బాల,బాలికల జట్లను ఎంపిక చేసి బెళుగుప్ప మండలం నుండి కళ్యాణదుర్గం డివిజనల్ లెవెల్ లో 4వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చాపిరి నందు జరిగే అండర్-14,17 బాల బాలికల ఖో ఖో మరియు 5వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాటకల్లు నందు జరిగే అండర్-14 బాల,బాలికల వాలీబాల్ కళ్యాణదుర్గం డివిజనల్ లెవెల్ పోటీలలో పాల్గొంటారు. గెలుపొందిన మరియు డివిజినల్ లెవెల్ కు ఎంపికైన జట్లను ఎంఈఓ 2 హరికృష్ణ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున,హెచ్ఎం వెంకటప్రసాద్, యస్ యం సి కమిటీ చైర్మన్ రుద్రయ్య, మండల గేమ్స్ కోఆర్డినేటర్ పిడి గోపాల్ రెడ్డి, పిడి లు పద్మజ,కోటప్ప,రాఘవేంద్ర, పి ఈ టి అనిత, ఉపాధ్యాయులు సరిత, గోవిందరెడ్డి, సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొని గెలుపొందిన జట్లను అభినందించి డివిజనల్ స్థాయి లో చక్కగా రానించి బెళుగుప్ప మండలం ప్రథమ స్థానం సాధించాలని ఆకాంక్షించారు.


అండర్- 14 వాలీబాల్ బాలికలు విభాగంలో మొదటి స్థానం సాధించిన నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు


అండర్ -14 బాలుర వాలీబాల్‌లో ద్వితీయ స్థానం సాధించిన బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు


ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు. అండర్- 17 ఖోఖో బాలుర విభాగంలో ప్రథమ స్థానం సాధించిన నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు

# జడే శంకరేశ్వర స్వామి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

**అగళి, నవంబర్ 3:**
మండల కేంద్రంలోని చోళ రాజుల కాలం నాటి పురాతన శ్రీ జడే శంకరేశ్వర స్వామి ఆలయంలో హరహర మహాదేవ శంభో శంకరా అనే నామస్మరణతో స్వామి క్షేత్రం మారుమ్రోగింది.రెండవ కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని వేకువజాము నుంచే భక్తులతో కిటకిట లాడాయి. ఉదయం ఆరు గంటల నుంచే స్వామి వారికి అభిషేకాలు, రంగురంగుల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి మహా నైవేద్యం సమర్పించి అర్చనలు విశేష పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో శ్రీ జడే శంకరేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించి,దామోదర నోములు నోచుకున్నారు. భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.


ప్రత్యేక అలంకరణలో శంకరేశ్వర స్వామి, పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


శ్రీశైలం వీధుల్లో భక్తులు. దర్శనానికి క్యూ లైన్లలో వేచిఉన్న భక్తులు

# శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు

## సాంప్రదాయబద్ధంగా కార్తీక దీపారాధన

**శ్రీశైలం, నవంబర్ 3 :**
కార్తీక మాస మాస రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహా క్షేత్రంలో భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు తరలివచ్చారు. వేకువజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలాచరించుకుని శ్రీస్వామిఅమ్మ వార్ల దర్శించుకునేందుకు పోటీపడ్డారు. కార్తీకమాసంలో ప్రభుత్వసెలవు దినాలు, కార్తీక సోమవారాలు, కార్తీకపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకుంటున్నారు. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు ఆలయ అధికారులు చేశారు.
వేకువజామున 3 గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం. 4.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు దర్శనాలను కొనసాగించారు. అదేవిధంగా తిరిగి సాయంత్రం 5.30 నుంచి రాత్రి 10.30 వరకు దర్శనాలు కల్పిసు&ఆన్నరు. రద్దీరోజులలో సామూహిక ఆర్జిత అభిషేకాలను నిలుపుదల చేశానేజ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించారు. కార్తీకమాసమంతా క్యూకాంప్లెక్స్‌లో వేచివుండే భక్తులకు అల్పాహారం మరియు మంచినీరు అందజేశారు. ఉదయం నుంచే భక్తులకు వేడిపాలను అందజేశారు.

**కార్తీకదీపోత్సవం..**
భక్తులు కార్తీకదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడవీధి మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదాన భవనంలో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేశారు. అలాగే సాయంత్రం 6.30 నుంచి భక్తులకు అల్పాహారం అందించారు. కార్తీకమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేశారు. మొత్తం 10 కౌంటర్ల ద్వారా ప్రసాదాలు అందించడం జరుగుతుందని కార్య నిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు తెలిపారు. సుమారు 70000 మంది పైగా స్వామి అమ్మవార్ల దర్శించుకున్నారని అంచనా.




భక్తులకు పాలు అందిస్తున్న దృశ్యం. పాతాళ గంగలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు


పాతాళ గంగ, గంగాధర మండపం వద్ద కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

# నేడు కలెక్టర్, ఎమ్మెల్యే రాక

**తెదేపా మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప**
**సింగిల్ విండో అధ్యక్షుడు మద్దన్నకుంటప్ప**
**తెదేపా మండలం ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్**







**గుడిబండ, నవంబర్ 3:**
మండల పరిధిలోని దాసరపల్లి గ్రామంలో హంద్రీ నీవా కాలువ పనులను పరిశీలించడానికి మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి రానున్నట్లు మండల తెదేపా కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దన్నకుంటప్ప, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి డి శ్రీనాథ్ లు తెలిపారు. ఈ సందర్భంగా గుడిబండ చెరువుకు హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణ జలాలు త్వరలో రానున్న నేపథ్యంలో కాలువ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా కాలువ పనులను పరిశీలించడానికిన్ వారు వస్తున్నారన్నారు. మండలం లోని తెదేపా, జనసేన భారతీయా జనత పార్టీ ల నాయకులు కార్యకర్తలు తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ వారు కోరారు.

# బాధ్యతలు స్వీకరించిన ఈ.వో.ఆర్. డి ప్రసాద్

అమరాపురం **నవంబర్** 3.
అమరాపురం ఎంపీడీవో కార్యాలయంలో ఈ.వో.ఆర్.డి గా ప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతపురం జిల్లా కనేకల్ మేజర్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ పదోన్నతిపై అమరాపురం ఈ. ఓ.ఆర్.డి.గా బాధ్యతలు చేపట్టినట్లు ప్రసాద్ తెలిపారు. పదవీ బాధ్యతలు చేపట్టిన ఈ.వో. ఆర్. డిప్రసాద్‌కు ఎంపీడీవో రామారావు, తెలుగుదేశం మండల్ కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి., మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్,. సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.



పదవీ బాధ్యతలు చేపట్టిన ఈ.ఓ. ర్.డి .ప్రసాద్
ఈ.ఓ.ఆర్.డి. ప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# సహకార సంఘం ఆస్తిని సంరక్షించండి

**ఎన్డీఏ నాయకుల వినతి ..**

**ముదిగుబ్బ, నవంబర్ 3:**
ముదిగుబ్బ నడిబొడ్డున జాతీయ రహదారి పక్కన వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘానికి చెందిన కోట్లాది రూపాయల విలువైన భూమి అన్యాక్రాంతమైందని మండలానికి చెందిన ఎన్డీఏ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గుంజేపల్లి రెవెన్యూ సర్వే నంబర్ 893-1లో ఉన్న సుమారు 2.40 ఎకరాల సహకార సంఘ భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకుని, వ్యాపార కేంద్రాలు, నివాస గృహాలు నిర్మించుకున్నారని పేర్కొన్నారు. దీనిపై ముదిగుబ్బ ఎన్డీఏ నాయకులు సహకార సంఘం ప్రత్యేక అధికారి జనార్ధన్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘానికి సంబంధించిన భూమిని తక్షణం గుర్తించి తిరిగి సహకార సంఘం స్వాధీనం లోకి తెచ్చి, ఆస్తిని సంఘ అభివృద్ధి కార్యక్రమాల కోసం వినియోగించాలంటూ వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్డీఏనాయకులు మాట్లాడుతూ "సహకార సంఘం రైతుల ప్రయోజనాల కోసం ఏర్పడింది. రైతుల సంక్షేమం కోసం ఉపయోగపడాల్సిన భూములు కొంతమంది వ్యక్తుల చేతిలోకి వెళ్లడం దురదృష్టకరనన్నారు. ప్రభుత్వం, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్ల అనంతపురం ప్రాథమిక సహకార సంఘం స్పెషల్ ఆఫీసర్ పి.శివకుమార్, సీఈఓ మహేష్ బాబు, శ్రీనివాసులు తోపాటు ఎన్డీఏ నేతలు టిడిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బాసినేని రమేష్ బాబు, టిడిపి ముదిగుబ్బ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో-కన్వీనర్ సోమల ప్రకాష్, ఉత్తమ నాయుడు, లింగుట్ల నారాయణస్వామి, చినగాని నరసింహ యాదవ్, పథకమూరి అమర, వేలూరు సూర్యనారాయణ, సుబ్బరాయుడు, బాలిరెడ్డి, కొలసాని చంద్ర, వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఆక్రమణలను తొలగించాలని, భూమిని రైతు సమాజ ప్రయోజనాలకు తిరిగి అందించాలని సహకార సంఘం అధికారులకు నాయకులు విజ్ఞప్తి చేశారు.



సహకార సంఘం ప్రత్యేక అధికారి జనార్ధన్‌కు
వినతిపత్రం అందజేస్తున్న ఎన్డీఏ నాయకులు



నాగమ్మ దేవతకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం. శ్రీ మద్దమ్మ దేవతకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## వైభవంగా శ్రీ మద్దెమ్మ శ్రీ నాగమ్మ దేవతలకు

# కార్తీకమాసం ప్రత్యేక పూజలు

**లక్షద్వీపోసవం కరపత్రాలు విడుదల..**

**అమరాపురం, నవంబర్ 3:**
మండల పరిధిలో తమడేపల్లి పంచాయితీ దేవగానపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ మద్దమశ్రీ నాగమ్మ దేవతల కు సోమవారం కార్తీక మాసం సందర్భంగా అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన వివిధ రకాల పూజలు అర్చకులు నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అర్చకులు మహా మంగళహారతి తీర్థప్రసాదాలు వచ్చిన భక్తాదులకు అందజేశారు. అన్నదానం నిర్వహించారు ఈనెల 17న శ్రీ మద్దెమ్మ నాగమ్మ దేవతలకు ప్రత్యేకంగా లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ లక్షద్వీపోత్సవ కార్యక్రమానికి శ్రీ శ్రీ హనుమంత నాథ స్వామి కొరటి గెర మహాసంస్థానం మఠం ఏలేరాంపురం. కోరాట గేర నియోజకవర్గం తుంకూరు జిల్లా కర్ణాటక రాష్ట్రం. నుంచి కార్యక్రమానికి హాజరవుతారని శ్రీ మద్దెమ్మ, నాగమ్మ దేవి దేవస్థాన సేవ బివృద్ధి సమితి వారు తెలిపారు. కరపత్రాలను విడుదల చేశారు. లక్ష దీపోత్సవాల్లోభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడులు తీర్చుకోవాలని వారు కోరారు.



అమ్మవారి పూజల్లో మహిళలు. శ్రీ మద్దెమ్మ నాగమ్మ దేవతల లక్షద్వీపోత్సవం కరపత్రాలు విడుదల చేసిన దృశ్యం

# ఎస్ఎల్ఎన్ ఫ్రెష్ మార్ట్ ప్రారంభం

**అమరాపురం, నవంబర్ 3:**
అమరాపురం మండల కేంద్రంలోని శ్రీ వీరశైవ కళ్యాణ మండపం పక్కన ఎస్. ఎల్. ఎన్. ఫ్రెష్ మార్ట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఒక్కలిగ,కుంచిటిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ ఎల్ ఎన్ ఫ్రెష్ మార్ట్ నిర్వాహకులు శ్రీమతి లక్ష్మి తిప్పేస్వామి, శ్రీమతి శోభ నాగేష్, శ్రీమతి పవిత్ర కుమార్ వారు ఏర్పాటు చేసిన శ్రీసత్యనారాయణ స్వామి పూజల్లోపాల్గొని పూజలు నిర్వహించారు. వీరు వచ్చిన అతిథులకు సాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. విచ్చేసిన అతిథులకు స్వీట్లు పంచిపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకములైన తాజ కూరగాయలు, పండ్లు ఇతర వస్తువులు అతి తక్కువ ధరలకు లభించడం, హోమ్ డెలివరీ సౌకర్యాలు కల్పించడం ప్రజల ఆరోగ్యానికి మేలవుతుందన్నారు. అనంతరం వ్యాపార అభివృద్ధి బాగా జరగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకుడు మారుతి ప్రసాద్, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్, యువ నాయకులు నాగోనపల్లి మంజునాథ, వలస నాగరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చన్నప్ప, మండల డీలర్ల సంఘం, ఉపాధ్యక్షులు అను స్టూడియో హనుమంతు, పావగడ టి పి ఎస్ ప్రెసిడెంట్ రంగన్న, యానిమేటర్లు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.



రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్ దాదా పీర్ మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు , సీనియర్ నాయకుడు మారుతి ప్రసాద్‌కు సన్మానం చేస్తున్న దృశ్యం




మార్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టిడిపి నాయకులు



పూజల్లో పాల్గొన్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా .నాయకులు కార్యకర్తలు ప్రజలు

# కలెక్టర్, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పర్యటన విజయవంతం చేయండి

**మడకశిర టౌన్ కన్వీనర్ నాగరాజు ..**



**రోళ్ల, నవంబర్ 3 :**
మడకశిర మండలం మనూర్ పంచాయతీహంద్రీనీవా కాలువ పనులను పరిశీలించడానికి మంగళవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎం. ఎస్ రాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి వస్తున్నారని టిడిపి మడకశిర టౌన్ కన్వీనర్ నాగరాజు తెలిపారు. మడకశిర మండలంలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు రైతులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు కోరారు.

# బోటనీ ఉపాధ్యాయుడిని అభినందించిన మంత్రి లోకేష్

**పాతపట్నం, నవంబర్ 3:**
పాతపట్నం మోడల్ స్కూల్‌లో బోటని ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బల్లెడ అప్పలరాజు మాస్టారు ను ట్విట్టర్ వేదికగా మంత్రి నారా లోకేష్ అభినందించారు. బల్లెడ అప్పలరాజు మాస్టారు మీ కళాత్మక బోధనా శైలి చూడ ముచ్చటగా ఉంది. ఏపీ మోడల్ స్కూల్ పాతపట్నంలో బోటనీ సబ్జెక్టు బోధిస్తూనే.. సహ ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో ల్యాబ్‌ను ఆకర్షణీయంగా, విజ్ఞానవంతంగా తీర్చిదిద్దిన తీరు స్ఫూర్తినిస్తోంది. సైన్స్, మోరల్ వేల్యూస్, జనరల్ నాలెడ్జ్ ప్రతిబింబించేలా ల్యాబ్‌ను ఆర్టిస్టిక్‌గా రూపొందించి, నిర్వహిస్తున్న తీరు అభినందనీయం అని నారా లోకేష్ అప్పలరాజు మాస్టారును అభినందించారు.




రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైసీపీ కదిరి సమన్వయకర్త మబ్బుల్‌బాష

# కోటి సంతకాల సేకరణ

**వైసీపీ కదిరి సమన్వయకర్త మబ్బుల్‌బాష ..**

**తనకల్లు, నవంబర్ 3:**
తనకల్లు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వైసీపీ మండల కన్వీనర్ మబ్బు అశోకవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కోటిసంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈతోడు గ్రామం బాలసముద్రంగ్రామ పంచాయితీ, తనకల్లు మండల కేంద్రం లోని శివగంగి రెడ్డి మిషన్ నందు వైఎస్ఆర్సిపి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కదిరి వైసీపీ సమన్వయకర్త మక్బూల్ బాషా అధ్యక్షతన అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయాలని దుస్సాహసం చేస్తోందని ఈ నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై పేద విద్యార్థులకు తీరని అన్యాయం జరగబోతుందని సీట్లు అమ్ముకునేందుకే ప్రైవేటీకరణ చేస్తుందని ఆయన ఎద్దేవాచేశారు. అదేవిధంగా ఇలాంటి దుర్మార్గాలను తిప్పికొట్టేలా వైఎస్ఆర్సిపి ఎప్పటికప్పుడు సిద్ధమవుతోందని పేర్కొన్నారు అదేవిధంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టమన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండల పరిధిలోని ప్రతి గ్రామంలోనూ ఈ యొక్క సమావేశాలు నిర్వహించి ఎక్కడికక్కడ తెలుగుదేశం పార్టీ దిశా నిర్దేశాలపై చేస్తున్నటువంటి ద్రోహం పై ఎప్పటికప్పుడు వైఎస్ఆర్సిపి ఎండ కడుతుందని ఆయన అన్నారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అధిక మెజార్టీతో గెలుపొంది రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ప్రజలు చూస్తారన్నారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి , దేశాయ్ సంజీవరెడ్డి,దేశాయ్ భక్తవత్సల రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి,హేమశేకర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, నరేంద్ర,బిఎస్ కలాం లతోపాటు సర్పంచులు,ఎంపీటీసీ లు వార్డు మెంబర్స్ తో పాటు తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మారుమోగిన శ్రీశైలం..

# వేడుకగా లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి

**శ్రీశైలం, నవంబర్ 3:**
శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీక రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని పుష్కరిణ వద్ద లక్ష దీపోత్సవం, పుష్కరిణ హారతి కార్యక్రమాలను దేవస్థానం వారు సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు . పుష్కరిణి హారతి, దశవిధ హారతులు, శ్రీస్వామి అమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేయించి విశేషంగా పూజాదికాలు నిర్వహించారు. అనంతరం ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి,నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతి ఇచ్చారు.

**దశహారతులు - దర్శనఫలం**

ఓంకారహారతి : పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం. ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడతాయి. సకల శుభాలు కలుగుతాయి.

నాగహారతి : నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తొలగిపోతాయి. సంతానం కలుగుతుంది.

త్రిశూలహారతి :త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది. గ్రహదోషాలు నివారించబడతాయి

నందిహారతి : నందిహారతిని దర్శించడం వలన భయం, దుఃఖము ఉండవు. ఆనందం, ఉత్సాహం లభిస్తాయి.

సింహహారతి : సింహహారతిని దర్శించడం వలన శత్రుబాధలు తొలగుతాయి. మనో ధైర్యం కలుగుతుంది.

సూర్య హారతి : సూర్య హారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది. దీర్ఘాయుష్షు లభిస్తుంది.

చంద్రహారతి : చంద్రహారతి దర్శించడం వలన మనశ్శుద్ధి కలిగి, ఈర్ష్య, అసూయ ద్వేషాలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

కుంభహారతి : కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. సంపదలు కలుగుతాయి.

నక్షత్రహారతి : నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి. చేపట్టిన పనులలో విజయం లభిస్తుంది.

కర్పూరహారతి : కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి. యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయి. పురాణాలు చెబుతున్నాయి ఈ విశేష కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు దంపతులు ఆలయ అర్చక వేద పండితులు అధికారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



శ్రీశైలంలోని పుష్కరిణి వద్ద లక్ష దీపాలు వెలిగిస్తున్న భక్తులు . పుష్కరిణి హారతి ఇస్తున్న అర్చక స్వాములు



## మహేష్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో.. రష్మిక

మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో తెలుసుకోవాలని ఉందని నటి రష్మిక ఆసక్తిని వ్యక్తం చేసింది. రష్మిక కథానాయికగా రూపొందిన తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. దీక్షిత్‌శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబరు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రష్మిక సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అభిమానులతో ముచ్చటించారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధా నమిచ్చారు. ప్రస్తుతం పాన్ ఇండియా ఫిల్మ్ చేస్తున్నా. నేరుగా తమిళ మూవీ చేయడానికి కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం చాలా వరకూ చర్చల దశలోనే ఉన్నాయి. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చుతుందని భావిస్తున్నా. నాకంటూ కొంతమంది బెస్టీస్ ఉన్నారు. పబ్లిక్‌లో వాళ్ల పేరు చెబితే నన్ను చంపేస్తారని అంటూ సరదాగా కామెంట్ చేశారు. మహేశ్ బాబులో మీకు నచ్చేది ఏదని అడిగితే.. సర్‌కి ఎప్పటికీ వయసు అయిపోవడం లేదు. పైగా నానాటికీ వయసు తగ్గుతోంది. అది నాకు బాగా ఇష్టం. అదెలా సాధ్యమో నాకు తెలుసుకోవాలని ఉందని చిలిపిగా చెప్పింది. ది గర్ల్‌ఫ్రెండ్, థామా వీటిల్లో ఏ సినిమా చేయటం మీకు అత్యంత కష్టంగా అనిపించిందని అడగ్గా ది గర్ల్‌ఫ్రెండ్ మూవీయే అంటూ తెలిపింది.

## మన శంకరప్రసాద్ బిజీ




సంక్రాంతి బరిలో 'మన శంకరవరప్రసాద్‌గారు'గా సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఈ మూవీ షూటింగ్ శరవవేగంగా సాగుతోంది. ఇప్పటికే చాలా పార్ట్ పూర్తయ్యింది. పాటలు కూడా మంచి రెస్పాన్స్ క్రియేట్ చేస్తున్నాయి. ఆయన టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ సినిమాని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఆదివారం నుంచి హైదరాబాద్‌లో ÷-లక్రైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్రారంభించుకుంది. చిరుతో పాటు ÷టైర్స్ బృందంపై తెరకెక్కిస్తున్న ఈ భారీ పోరాట ఘట్టానికి యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ నేతృత్వం వహిస్తున్నారు. ఇలాంటి_క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందిస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఈ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాలో హీరో వెంకటేశ్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు.

## నానీకి తల్లిగా సోనాలి కులకర్ణి



సోనాలి కులకర్ణికి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. మరాఠీ, హిందీ, గుజరాతీ, తమిళ, ఇంగ్లీష్ చిత్రాలలో నటించిన సోనాలీ కులకర్ణి ఏ పాత్ర చేసినా అందులోకి పరకాయ ప్రవేశం చేస్తుంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' మూవీలో సోనాలి కులకర్ణి కీలక పాత్రను పోషిస్తోంది. నవంబర్ 3 సోనాలి కులకర్ణి పుట్టిన రోజు. ఈ సందర్భంగా 'ది ప్యారడైజ్' మేకర్స్ ఆమెకు శు భాకాంక్షలు తెలియచేస్తూ ఓ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సినిమా నుండి వచ్చిన 'రా స్టేట్ మెంట్' గ్లింప్స్ కు సోనాలి కులకర్ణి ఇచ్చిన వాయిస్ నూ ఎవ్వరూ అంత తేలికగా మర్చిపోరు. ఓ పెక్యులర్ మాడ్యుల్ లో సోనాలి కులకర్ణి 'రా' గా చెప్పిన డైలాగ్స్ డైనమేట్ మాదిరి పేలాయి. ఆ గ్లింప్స్ లోని వాయిస్ ను వింటే... నాని తల్లి పాత్రను సోనాలి కులకర్ణి చేస్తోందనే విషయం బోధపడుతుంది. ఇందులో ఆమె పాత్ర కూడా అద్భుతంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. చాలామంది సోనాలి కులకర్ణి నటిస్తున్న తొలి తెలుగు సినిమా 'ది ప్యారడైజ్' అనుకుంటారు కానీ ఆమె చాలా కాలం క్రితమే తెలుగులో మోహన్ కోడా స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'ఎల్లమ్మ' అనే చిత్రంలో నటించింది. ఆ సినిమాలో నాజర్, రేవతి కీలక పాత్రలు పోషించారు.

ఇక 'ది ప్యారడైజ్' విషయానికి వస్తే... ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేస్తున్న ఈ మూవీలో మరో కీలక పాత్రను విలక్షణ నటుడు మోహన్ బాబు చేస్తున్నాడు. అవినాశ్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్న ఈ సినిమా వచ్చే యేడాది మార్చి 26న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానుంది.



## చిరు..ఎనర్జీ వీరలెవల్


మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ జగపతిబాబు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్ము రా' టాక్ షోలో మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీ ప్రసాద్ సందడి చేశారు. జగపతి బాబు అడిగిన పలు ప్రశ్నలకు డీఎస్పీ ఆసక్తికర సమాధానాలు చెప్పారు. అలాగే 'అత్తారింటికి దారేది' సినిమాలో 'నిన్ను చూడగానే చిట్టి గుండె' సాంగ్‌ను సరదాగా రోడ్డు మీద నడిచేటప్పుడు రాసినట్లు ఆయన చెప్పారు. తన ఎనర్జీని మ్యాచ్ చేసే హీరో చిరంజీవి అని చెప్పారు.

ఆయన ఎనర్జీ మరో లెవల్ అనీ, దాన్ని వర్ణించలేమని అన్నారు దేవి. తన పాటల్లో ఖడ్గంలోని 'నువ్వు నువ్వు' సాంగ్ ఎంతో ఫేమస్ అని, ప్రేమను వ్యక్తపరచడానికి ఆ పాటనే ఎక్కువగా ఉపయోగించు కుంటారని దేవి చెప్పారు. మ్యూజిక్ డైరెక్టర్ కావాని కలలు కన్నప్పటి నుంచి నా పాటకు చిరంజీవి డ్యాన్స్ ఎప్పుడు వేస్తారా అని ఎదురుచూశాను. ఇప్పటికీ చిరంజీవి నా పాటకు డ్యాన్స్ వేస్తే ఆశ్చర్యపోయి చూస్తుంటానన్నాడు. పెళ్లి చేసుకుంటావా? అనే ఆప్షన్ పక్కన ఏది పెట్టినా ఆ ఆప్షన్నే అంగీకరిస్తాను.

అందుకే మీ ప్రశ్నకు సమాధానం ముందు హీరో అవుతాను. చాలా స్క్రిప్ట్‌లు వస్తున్నాయి. ఏదైనా కథ నాకు నచ్చితే దానికి ఓకే చెబుతాను. మనం ఏదైనా బలంగా కోరుకుంటే అది నెరవేరుతుందని నేను నమ్ముతా. నాకు ఇళయరాజా దేవుడితో సమానం. ఒక్కసారైనా ఆయన్ని చూడాలి అనుకునేవాడిని. అలాంటిది గతేడాది ఆయన నా స్టూడియోకు వచ్చారు. ఆరోజును ఎప్పటికీ మర్చిపోలేను. ఆర్య సినిమాలో 'అ అంటే అమలాపురం..' అంతకుముందు 'వంగతోట మలుపు కాడా..' అనే పాట కంపోజ్ చేశాను. ఆ సాంగ్ విని సుకుమార్ అలాంటి పాటే కావాలన్నారు. ఆ రెండూ సూపర్ హిట్ అయ్యాయి. సుకుమార్ నాకు సోదరుడితో సమానం అని వెల్లడించారు.

## శివలో మోహన్‌బాబుని రిజెక్ట్‌చేసిన వర్మ

తెలుగు సినిమా చరిత్రను రాయాల్సి వస్తే, 'శివ'కు ముందు తర్వాత అంటూ
పేర్కొంటారు సినీ విశ్లేషకులు. కేవలం తెలుగు మూవీపైనే కాదు, భారతీయ
సినిమాలో ఒక ట్రెండ్‌ను సృష్టించింది. రాంగోపాల్‌వర్మ దర్శకత్వంలో
నాగార్జున కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం కల్ట్ మూవీగా బాక్సాఫీస్
వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అత్యాధునిక హంగులతో, 4కె
విజువల్స్‌తో నవంబరు 14న ఈ మూవీ మరోసారి ప్రేక్షకులకు ముందుకు
రానున్న సందర్భంగా ఈ ఆసక్తికర విషయాలు మీకోసం..
'శివ' సినిమాలో నటించిన నాగార్జున, రఘువరన్, అమల ఇలా ఓ
నలుగురైదుగురు మినహాయిస్తే, అందరూ కొత్తవారు. ఇందులోని ఓ పాత్ర
కోసం విలక్షణ నటుడు మోహన్‌బాబు పేరును చిత్ర బృందం
పరిశీలించింది. అటు దర్శకత్వశాఖతో పాటు, ఇతర టెక్నీషియన్స్ కూడా
అప్పుడే ఇండస్ట్రీకి వచ్చారు. ఈ సినిమా కథా చర్చలు జరుగుతుండగా,
రఘువరన్ దగ్గర రౌడీగా పనిచేసే గణేశ్ పాత్రకు ఎవరిని
తీసుకోవాలా?అని చర్చిస్తుండగా, నిర్మాత అక్కినేని వెంకట్
మోహన్‌బాబు పేరును సూచించారు. హీరోకు వార్నింగ్ ఇచ్చే స్థాయి
ఉండాలంటే అందరికీ తెలిసిన నటుడు అయితే బాగుంటుందని సలహా
ఇచ్చారు. పైగా అప్పటికే ఆయన ప్రతినాయకుడిగా పలు పాత్రల్లో
నటించి మెప్పించారు. ఆయనతో తనకున్న పరిచయంతో సులభంగా
ఒప్పిస్తానని కూడా చెప్పారు. అయితే, ఇందుకు రాంగోపాల్‌వర్మ
ససేమిరా అన్నారు. ఆ పాత్రలో మోహన్‌బాబును పెట్టుకుంటే ఆ సీన్
ఎఫెక్టివ్‌గా ఉండదని అన్నారట. అందుకు కారణం కూడా వర్మ
చెప్పారు. 'తెలుగు ప్రేక్షకులకు మోహన్‌బాబు సుపరిచితులు. ఆయన
నటన, డైలాగ్ డిక్షన్ ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి వ్యక్తి 'శివ'
పాత్రకు వార్నింగ్ ఇస్తుంటే, ఆ పాత్రలో ప్రేక్షకుడికి మోహన్‌బాబు
కనపడతారు తప్ప, కరుడుగట్టిన రౌడీ కనిపించడని వర్మ అన్నారట.
దీంతో ఆ పాత్రలో విశ్వనాథ్ అనే నటుడుని తీసుకున్నారు. ఇక
'శివ'లో ఎలాంటి డూప్ లేకుండా నాగార్జున ఒక స్టంట్ చేశారు.
లారీని పట్టుకుని సైకిల్‌పై వెళ్లడం. తనని చంపడానికి వచ్చిన
రౌడీల నుంచి తప్పించుకునే క్రమంలో పాపను సైకిల్‌పై
ఎక్కించుకుని నాగార్జున వెళ్తుంటారు. అప్పట్లో అది అంత
డేంజరస్ షాట్ అని వర్మకు అనిపించలేదట. సైకిళ్లపై వెళ్లేవాళ్లు
చాలా మంది లారీ చైన్‌లు, బస్సులను పట్టుకుని వెళ్లడం
గమనించిన ఆయన అలాంటి సన్నివేశాన్నే ఇందులోనూ తీశారు.
నాగార్జున కూడా ఎలాంటి భయం లేకుండా ఆ షాట్ చేశారు.
ఇక క్లైమాక్స్‌లో భవంతిపై జరిగే ఫైట్ సీన్‌లో గాలి ఎఫెక్ట్ కోసం
పెద్ద ప్రొఫెల్లర్‌ను మోసుకుంటూ పది అంతస్తులు ఎక్కింది చిత్ర
బృందం. ఈ ÷ట్ సీక్వెన్స్‌లో నాగార్జున, రఘువరన్ ఒకరి
మెడను మరొకరు నొక్కుకుంటూ కనిపిస్తారు. ఈ సన్నివేశం
తీసే సమయానికి రఘువరన్‌కు డేట్స్ కుదరలేదు. దీంతో
నాగార్జున కనిపించే సీన్‌లో డూప్‌ను పెట్టి, హైదరాబాద్‌లో
షూట్ చేయగా, రఘువరన్ కనిపించే సీన్‌ను చెన్నైలో తీశారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.